స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ-92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 147 * హైద్రాబాద్ 4—6—1963 మంగళవారము * 4 పేజీలు 7 నయాపైసలు

**విందుకు ఎదురు చూస్తుంటే మరణవార్త**

శ్రీనగర్, జూన్ 3

నేను పాకిస్థాన్‌లోని పంజాబ్‌లో విభజనానంతరము జరిగిన అల్లరి, దోపిడీలు, హత్యలు యీ వార్త వినినంతనే బద్దలయినట్లయింది. వారిదంతా శ్రీనగర్‌వాసి. వారి వివాహమునకు ఇళ్ళకు వచ్చాను. నమాజ్ చేసి వారి వార్త భార్యలు ఎనిమిది మంది చంపుతూ చివరకు వారి మరణ వార్తను వినవలసి వచ్చింది.

**పాక్ తుపాకీ బాధితులు ఇండియా చేరిక**

అమృత్‌సర్, జూన్ 3: పాకిస్థానులో తుపాకి కాల్పులకు గురైనట్లు యిన అల్లర్లకు లోనైన వారు పంజాబ్ రాష్ట్రములోని 16 కుటుంబాలవారు 20-30 మైళ్ళ కాలినడకన వచ్చి ఇక్కడి ఆశ్రయము పొందారు. వారి గ్రామాలు 10-12 అడుగుల లోతు నీట మునిగి ఉన్నాయనీ తమ ఇళ్ళన్నీ కాలిపోయాయనీ తమ రెండు గ్రామాల్లోని 700మంది చనిపోయారనీ వారు చెప్పారు. వారిలో అనేకులు బాగా గాయపడి ఉన్నారు. వారిలో ఒక్కడికి పంజాబులో తిరిగి కాపురానికి ఇక్కడికి చేరుకున్నవారి సమాచారం చెప్పాడు. వారి అధ్యక్షుడు అనేకుడు ఖాన్ గూడా తన గ్రామం నీటిలో మునిగిపోగా తప్పించుకొని ఇక్కడకు వచ్చినట్లు చెప్పాడు.

# అమెరికా సహాయాన్ని గూర్చి రాధాకృష్ణ-కెనెడీ చర్చలు

భారత ప్రభుత్వంనుండి ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హాం యూనివర్సిటీకి భారతరచయితలు వ్రాసిన 70 గ్రంథాలను ఇటీవల భారత హైకమీషన్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీ ఎస్.కె.దాస్ గుప్త (ఎడమనుండి నూనవరవారు) బహుమతిగా అందజేశారు.

## చర్చలు సవ్యంగా సమాప్తమైనాయని టి. టి. కె. వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 3

కెనడా, అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాల నాయకులతో తాను జరిపిన చర్చలు సవ్యముగా సమాప్తమైనాయనీ, కొంత విశాలమైన అవగాహనకు చేరుకున్నామనీ, వాని వివరాలను రూపొందించవలసిఉందనీ కేంద్ర ఆర్థిక రక్షణ సమన్వయ సాధక శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలిపారు.

విదేశీపర్యటన పూర్తిచేసుకొని శ్రీ టి. టి. కె. నేడిక్కడికి తిరిగివచ్చారు.

ఏ ఏ విషయాలపై కొంత విశాలమైన అవగాహనకు చేరుకున్నదీ ఆయన చెప్పదలచలేదు.

చైనా ముప్పును ఎదుర్కొనడానికి దీర్ఘకాలిక సైనికసహాయం పొందడమే తన కెనడా, అమెరికా, బ్రిటన్ యాత్ర ఉద్దేశ్యమని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు కృష్ణమాచారి సమాధానమిస్తూ అమెరికా, బ్రిటన్‌లో తనయాత్రపట్ల తనకు అసంతృప్తి లేదని ఆయన అన్నారు. తన యాత్ర పర్యవసానం ఎలాఉండగలదో చెప్పవలసిందన్న విలేఖరుల ప్రశ్నకు జవాబిస్తూ "తినబోతూ రుచిఅడగడం ఎందుకు. ఫలితాలు తర్వాత తెలుస్తాయి" అని అన్నారు.

ప్రస్తుతం ఇస్తున్న స్వల్పకాలిక సహాయం అటుండ, చైనా ముప్పును ఎదుర్కొడానికిగాను దీర్ఘకాలిక సహాయము చేస్తామని తాము సందర్శించిన దేశాలు వాగ్దానం చేసినాయాయని ఒక విలేఖరి ప్రశ్నించారు.

ప్రస్తుతకాలానికి రక్షణ పర్యాట్లరు మేము ఆలోచిస్తున్నాము. ఆ ప్రతిపాదికపైనే చర్చలు జరుగుతాయి" అన్నారాయన.

## ఊపిరితిత్తిలో ముల్లు

మాస్కో, జూన్ 3

సోవియట్ దేశంలోని ఓరెల్ ప్రాంతంలో ఒక వ్యవసాయ యంత్ర చోదకుని కుమార్తెకు అకస్మాత్తుగా ఊపిరితిత్తులున్నచోట నొప్పి బయలుదేరింది. దగ్గు మొదలైంది. ఈ బాలిక పేరు వాల్యా, వయసు 8 ఏళ్ళు. తరచు జ్వరం రావడం మొదలైంది.

డాక్టర్లు రోగిని పరీక్షించి ఊపిరితిత్తి వాపు యీ నొప్పికి కారణమనుకుని అందుకు చికిత్స చేశారు. కాని వ్యాధి నయం కాలేదు. వాల్యా చిక్కిపోయింది. బడిమానేసింది.

వాల్యాను ఓరెల్ ప్రాంతీయ ఆస్పత్రికి తీసుకువెళ్ళి ఎక్స్‌రే తీయగా ఒక ఊపిరితిత్తిలో కొన్ని మచ్చలు కనిపించాయి. ఆపరేషన్ చేయాలని నిశ్చయమైంది.

ఆపరేషన్ చేయగా ఒక ఊపిరితిత్తిలో 4 సెంటీమీటర్ల పొడవుగల ముల్లు ఒకటి కనిపించింది. అది రైధాన్యపు కంకి కుంచెముల్లు. ఆమె ఆరేళ్ల క్రితం ఒక రైధాన్యపు గడ్డి కుప్పవద్ద ఆడుకుంటూ వుండగా అది ఆమె శరీరంలోకి ప్రవేశించింది. డాక్టర్లు ఆ ముల్లునూ, ఆ ముల్లువద్ద చేడిపోయిన మాంసాన్నీ తీసివేశారు.

వాల్యా యిప్పుడు ఆరోగ్యగా వుంది, మళ్ళీ బడిలో చేరడానికి సిద్ధమవుతోంది.

## దక్షిణాఫ్రికాకు 140వేల సైనికులు

రక్షణమంత్రి ఫోషే ప్రకటన

కేప్‌టౌన్, జూన్ 3

దక్షిణాఫ్రికాపై దాడి జరిగితే ఎదుర్కొడానికిగాను 140వేల మంది సుశిక్షితులైన సైనికులున్నయుద్ధరంగములో నిలుపగలమని దక్షిణాఫ్రికా రక్షణమంత్రి జిరిఫోషే నేడు తెలిపాడు.

దక్షిణాఫ్రికా దిగువసభలో రక్షణ బిల్లు మూడోపఠనపై సంగ్రహముగా ఫోషే ఆ ప్రకటన చేశాడు.

## సౌదీ అరేబియాలో విప్లవం అణచివేత

కైరో, జూన్ 3

సౌదీఅరేబియాలో ప్రధాని అమీర్ ఫైజల్ పరిపాలనకు వ్యతిరేకముగా ప్రజావిప్లవం ఒకటి సంభవించినట్లు యీ ఉదయము కైరో రేడియో ప్రసారం చేసింది.

సౌదీ అరేబియా ప్రభుత్వం అభ్యర్థనపై అమెరికా విమానాలు విప్లవకారుల స్థావరాలపై బాంబులువేసి విప్లవాన్ని అణచి వేసినట్లుకూడా ఆ రేడియో తెలిపింది.

## తొలిసారిగా భారత రాష్ట్రపతి అమెరికా పర్యటనకు రాక

### జోరున వానకురుస్తున్నా వైట్‌హౌస్ లాన్స్‌లో ప్రెసిడెంటు కెనెడీ ఘనస్వాగతం

వాషింగ్టన్, జూన్ 3

భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడు వాషింగ్టను చేరారు. విలియమ్స్‌బర్గు నుండి ప్రత్యేక హెలికాప్టరులో 55 నిమిషాలు ప్రయాణంచేసి జోరున కురుస్తున్న వానలో ఆయన వైట్ హౌస్ పచ్చిక మైదానంలో దిగగా అమెరికా అధ్యక్షుడు కెనెడి ఎదురేగివెళ్ళి స్వాగతం చెప్పారు. డా॥ రాధాకృష్ణ అమెరికా రావడం ఇది ఏడవసారి అయినప్పటికీ భారత రాష్ట్రపతి ఎవరైనా అమెరికా రావడం ఇదే తొలిసారి.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నిన్న విలియమ్స్‌బర్గు చేరుకున్నారు. గత మూడు మాసాలుగా ఎండలు మండిపోతున్న అమెరికాలో యీ వారములోనే కుండపోతగా వర్షాలు ప్రారంభమైనాయి. రాష్ట్రపతి నేడు వాషింగ్టన్‌కు చేరిన సమయములోను, నిన్న విలియమ్స్‌బర్గుకు చేరిన సమయంలోను వానలు జోరున కురుస్తూనే ఉన్నాయి.

డా॥ రాధాకృష్ణ నేడు వైట్ హౌస్ పచ్చిక మైదానంలో సరిగా ఉదయం 9-13 ఇకు భారత కాలమానం హెలికాప్టరు దిగారు. వర్షం కురుస్తున్నందున వాషింగ్టన్ వీధుల్లో ఊరేగింపు కార్యక్రమం రద్దుపరచబడింది.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు సుస్వాగతమిస్తూ నేడు వాషింగ్టన్ పోస్టుపత్రిక ప్రత్యేక వ్యాసం ప్రచురించింది. ప్రధాన ప్రజాస్వామ్యదేశం అధిపతిగా హిందూమతాన్ని ప్రపంచానికి అవగాహన పరుస్తున్న ఆధునిక భాష్యకారుడుగా, ప్రాచీన మిత్రుడుగా డా॥ రాధాకృష్ణను వాషింగ్టన్ ఆహ్వానిస్తున్నదని ఆ పత్రిక వ్రాసింది.

నేడు-రేపు ఆయన వాషింగ్టన్‌లో ఉంటారు. కెన్నెడీతో ఆయన జరిపే చర్చల్లో ఇండియా-అమెరికా సంబంధాలు, భారతరాజకీయపరిస్థితి, ఆగ్నేయాసియా పరిస్థితి మున్నగునవన్నీ పరిశీలనకు రాగలవని తెలుస్తున్నది. కెనెడీ- రాధాకృష్ణలు రెండు సార్లు సమావేశమౌతారు. ఈ సమావేశాల్లో కొంతకొంతసేపు ఇరువురూ మరెవరూ లేకుండా ఏకాంతరహస్య మంతనాలు సాగిస్తారు.

డా॥ రాధాకృష్ణ నిన్న సాయంత్రం వర్జీనియాలోని విలియమ్స్‌బర్గు చేరారు. రాష్ట్రపతి ప్రయాణంసేసిన విమానం కొద్దిసేపు న్యూయార్కులో ఆగింది. తరువాత విలియమ్స్‌బర్గుకు 45 మైళ్ల దూరానగల లాంగ్లేపర్ ఫోర్స్ స్థావరానికిచేరింది. నిన్న రాధాకృష్ణ అక్కడఉండి నేడు హెలికాప్టరు వాషింగ్టన్ వచ్చారు.

డా॥ రాధాకృష్ణన్‌తో మంతనాలకు ప్రెసిడెంట్ కెన్నెడీ ఆతురత పడుతున్నట్లు తెలుపబడుతున్నది. డా॥ రాధాకృష్ణతో చర్చల అనంతరం ఇండియాపట్ల అమెరికా విధానాలు కెన్నెడీ స్థిరపరచుకుంటాడట. ఈచర్చల్లోనే అమెరికా సైనికసాయుధ సహాయాన్ని గురించికూడా ఇరమిత్ర స్వరూపం నిర్ణయంకాగలదట.

వైట్‌హౌస్ పచ్చిక మైదానంలో డా॥ రాధాకృష్ణ హెలికాప్టర్ దిగగానే ప్రెసిడెంట్ కెన్నెడీ కరచాలనం చేసి స్వాగతంతెలిపారు. అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్, తదితరసైనికాధికారులుకూడా హాజరయ్యారు. అంతకు మునుపు కొన్ని నిమిషాల ముందే వేరే హెలికాప్టర్‌లో ఇండియాలోని అమెరికా రాయబారి కెనెత్ గాల్‌బ్రైత్ వచ్చి ఈ స్వాగతములో పాల్గొన్నాడు. వాన కారణముగా గౌరవ వందన కార్యక్రమము వైట్ హౌస్ ఉత్తర పోర్టికోలో ఏర్పాటు చేయబడింది.

ఇక్కడ పరచబడిన ఎర్రటి తివాసీపై ఉభయ దేశాల అధ్యక్షులూ నిలువబడగా ఉభయ దేశాల జాతీయ గీతాలు ఆలపింప బడ్డాయి.

గౌరవ వందన స్వీకరించిన దళాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ, ప్రెసిడెంట్ కెనెడీలు వానలోనే వెళ్ళారు. ఉభయులూ రెయిన్ కోట్ లైనా వేసుకోలేదు.

[చివరి పేజీ చూడుడు]

## పరాన్ కోటవద్ద డకోటా కూలి 29 మంది మృతి

న్యూఢిల్లీ, జూన్ 3

ఇండియన్ ఏర్‌లైన్స్ డకోటా విమానం మొకటి యీ సాయంత్రం పఠాన్‌కోట సమీపాన కూలిపోయిన ప్రమాదంలో మొత్తం 29 మంది చనిపోయారు.

యీ డకోటా విమానము అమృతసర్ నుండి జైలుదేరి శ్రీనగర్ వెళ్ళుతుండగా పఠాన్‌కోటకు 5 మైళ్ళు పశ్చిమంగా కూలిపోయింది. ఇందులో నలుగురు సైనికులు 25 గురు ప్రయాణీకులు ఉన్నారు. మొత్తము అందరూ చనిపోయారు.

చనిపోయినవారిలో ఒకపసిగుడ్డు, పిల్లలు, విదేశస్థులుకూడా ఉన్నారు.

ఈ డకోటా విమాన ప్రమాదము గురించి విచారణ జరిపించడానికి ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. మల్లిక్ ఉత్తర్వులిచ్చారు. ప్రమాదములో చనిపోయినవారి బంధువులు ఎవరైనా ప్రమాద స్థలానికి పోదలిస్తే వారిని తీసుకొని రేపు ఉదయము 7-30 లకు ఒక ప్రత్యేక విమానం సఫ్దర్ జంగ్ విమానాశ్రయమును 8 గంటలు దేరుతుంది.

ప్రమాదంలో మృతులైన వారి కుటుంబాలకు బంధువులకు భారత ప్రభుత్వ రవాణాశాఖ మంత్రి శ్రీ జగజీవనరామ్, నేడు ఢిల్లీ చేరిన కాశ్మీరు ప్రధాని బక్షీ గులాంమహ్మదు సంతాప సందేశాలంపజేశారు.

ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ కూడా తమ సంతాపాన్ని ప్రకటించారు.

ప్రమాదవార్త తెలియగానే ఢిల్లీనుండి అధికారులతో ఒక విమానం సహాయంగా పంపబడింది. నేడు ప్రమాదానికి గురైన డకోటా మధ్య ఆకాశంలోనే నిప్పంటుకొని పేలిపోయిందని పఠాన్‌కోట నుండి తెలిసింది. ప్రమాదంలో చనిపోయినవారి దేహాలు గుర్తింప వీలులేనట్లు మాడిపోయాయట.

విమాన ప్రమాదంలో నేడు మరణించిన వారంతా ముఖ్యంగా కాశ్మీరుకు పర్యటనకు పోతున్న యాత్రికులే. వీరిలో 12మంది భారతీయులుకాక ఆస్ట్రేలియనులు, ఆస్ట్రియనులు, నల్గురు సభ్యులుగల ఒక పోలీసుకుటుంబం, ఒక కెనడా మహిళ ఉన్నారు. పడిపోయిన విమానము భాగాలు 600గజాల ప్రదేశంలో చెల్లాచెదరుగా పడిఉన్నాయి. చనిపోయిన వారంతా విమానంలో కూర్చునే చనిపోయారు. ఒక శవం మాత్రము విమానానికి 15గజాల దూరంలో కనిపించింది.

## హజారీబాగ్ జిల్లాకు తుఫాను తాకిడి

### ఇద్దరి మృతి, 50 మందికిగాయాలు

పాట్నా, జూన్ 3

గత శుక్రవారం సాయంత్రం హజారీబాగ్ జిల్లాలోని ఒక కార్మికకాలనీ తుఫానుకు గురై ఇద్దరు చనిపోయారు. బాధపడిన 50 మంది గాయపడినారు. ఈ తుఫాను గాలితోపాటు భారీగాకురిసిన వర్షంవల్ల గంటలోపునే ఈ కాలనీలోని ఐదు వందల ఇండ్లు కూలిపోయాయి. విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోయినది. టెలిగ్రాఫ్ టెలిఫోన్ సంబంధాలు చెడిపోయినవి. పార్టీటు ప్రభుత్వ గోదాములోనిల్వ చేసిన సిమెంటు ఈ వర్షాలవల్ల చాలా భాగం చెడిపోయినది. నిర్మింపబడే ధర్మల్ పవర్ స్టేషన్ పునాదులలో నీళ్ళు నిలవినందున దాదాపు వెయ్యిమంది కార్మికులు పనిలేకుండా అయినారు.

## 23 వ పోప్‌జాన్ చిర విశ్రాంతి

### వాటికన్ ప్రాసాదంలో మృత్యువుతో సాగించిన నాల్గుదినాల భీకర పోరాటంసమాప్తి

వాటికన్‌సిటీ, జూన్ 3

రోమన్ కాథలిక్ క్రైస్తవ మతాధిపతి 23వ పోప్ జాన్ నేటిరాత్రి మరణించాడు. ఏడాదిపాటుగా ఉంటున్న గర్భకుహర వ్యాధివల్ల గత శుక్రవారం నుండి మృత్యువుతో పోరాడి పోరాడి యీరాత్రి ఆయన చిరవిశ్రాంతితీసుకున్నాడు. పోప్ జాన్ మతాధిపతిగా 4 సంవత్సరాల 7 నెలల రదినాలు వ్యవహరించాడు.

పోప్ జాన్ తన 76వపట క్రైస్తవ మతాచార్యపీఠానికి 1958 అక్టోబరు 28న ఎన్నికైనాడు. నేడు రాత్రి స్థానిక కాలమానం 7-49 లకు 81వ యేట కన్నుమూశాడు. ఆయన పోప్‌గా ఎన్నికైన నాటినుండి కాథలిక్కులకేకాక ప్రొటెస్టెంట్లకుకూడా సన్నిహితుడుగా మెలిగి విశ్వవ్యాప్త సువార్తాభావాన్ని చూరగొన్నాడు. ఆయన 1962లో అక్టోబరు 11న రోంలో అఖిల క్రైస్తవ మత సభను జరిపించాడు. వందేళ్ళలో ఏ పోపూ ఇలాంటిది జరుపలేదు. గత 2 వేల సంవత్సరాల్లో ఇటువంటి సభ జరుగడము 11వ సారి.

పోప్ జాన్ సాధారణ రైతుకుటుంబంలో జన్మించాడు. రోంనగర బిషప్‌గా మతనాయక జీవితం ప్రారంభించాడు క్రమంగా అనేక మతపదవులందునున్నాడు.

బుడాపెస్టు, జూన్ 3

వచ్చే మూడేళ్లలో హంగెరీలో భారతదేశ వాణిజ్యం 90 మిలియను రూపాయల నుండి 180 మిలియను రూపాయలకు పెరుగుతుందని తానాశిస్తున్నట్లు భారతదేశ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయిషా ఇక్కడ ప్రకటించారు.

హంగెరీప్రభుత్వ ఆర్థిక నిపుణులతో చర్చల అనంతరం శ్రీ మనూభాయిషా పై ప్రకటన చేశారు.

ప్రస్తుతము శ్రీ మనూభాయిషా రూర్పురోపాభాజ్యాల పర్యటనలో ఉన్నారు. గతరాత్రి ఆయన ఇక్కడినుండి ప్రేగ్‌నగరానికి వెళ్ళారు.

ప్రస్తుతము ఇండియా, హంగెరీ దేశాలమధ్యగల వాణిజ్య ఒప్పందము ఈ సంవత్సరం డిసెంబరు 31తో అఖరవుతుంది. దీన్ని కాలం చెల్లిపు పద్ధతులపై కొత్త ఒప్పందం కుదుర్చుకొడానికి ఆయన ఇక్కడ చర్చలు సాగించారు.

హంగెరీ వాణిజ్య మంత్రి జీనో ఇంగ్లీష్వర్‌తో భారత దేశానికి రానున్నారని ఆ సందర్భంగా ఒప్పందము మీద సంతకాలు జరుగుతాయని శ్రీ మనూ భాయిషా తన ప్రకటనలో పేర్కొన్నారు. ఉభయ దేశాల మధ్య జరిగే ఒప్పందం ప్రకారం అల్యూమినం పరిశ్రమ రంగంలోనే కాగా గాజుపరిశ్రమ, తాటి పరిశ్రమల విషయంలో కూడా సహకారి సహాయము అభించగలదని శ్రీ మనూ భాయి సూచించారు.

### ప్రేగ్ ఆగమనం

శ్రీ మనూ భాయి షా గత రాత్రి బుడాపెస్టు నుండి రైలుదేరి ప్రేగ్ చేరారు. ఆయన నేడు కెకోస్లోవేకియా విదేశాంగ మంత్రిని కలిశారు.

## నగరంలో ప్రశాంతంగా మొహర్రం ఉత్సవం

హైద్రాబాదు, జూన్ 3

నేడు మొహర్రం ఉత్సవవేడుకల్లో ముస్లిములేకాక హిందువులు తదితర మతాలవారు మొత్తం 5 లక్షల మంది వరకూ పాల్గొన్నారు. వివిధప్రాంతాలనుండి పీరాలను ఊరేగిస్తూవెచ్చి పురానాపూల్ వద్ద చాదర్‌ఘాట్ పుల్ వద్ద మూసీనదిలో కలిపారు.

నేటి ప్రధాన ఉత్సవం పీలీఆలం ఊరేగింపు. ఈ ఊరేగింపు యాఖుత్‌పురా నుండి మధ్యాహ్నం 1 గంటకు బయలుదేరింది. ముందు ఏనుగ, దాని వెనుక అరబజను ఒంటెలు, కొన్ని గుర్రాలు, మరి రెండు ఏనుగలు కూడా ఊరేగింపులో ఉన్నాయి. వాటి వెనుక వేలాది రోడకులు గుంపులు జాడుకుంటూ నడిచారు. వాళ్ళు ఇనుప గొలుసులతో గుండెలు జాదుకున్నారు. పెత్తురు కారుతున్నా వారు లెక్కచేయలేదు.

ఈ రోడకుల ఊరేగింపు పురానాపూలీ వద్దకు వచ్చి నిజాం నవాబు రాకకోసం కొంత సేపు ఆగింది. 5 గంటలకు నిజాంనవాబు రాగానే పురానాపూలీలో పీలీ ఆలంకు ఫట్టీలు కట్టబడ్డాయి.

నేటి సాయంత్రం కార్పొరేషన్ భవనం వద్ద గవర్నర్ శ్రీ నవాబ్ దంపతులు కూడా పీలీ ఆలం ఊరేగింపు తిలకించారు. వారి తరపున కూడా ఫట్టీ కట్టబడింది.

ఈ ఊరేగింపు చాదర్‌ఘాట్ పుల్ చేరడానికి మొత్తం 6 గంటల సేపు పట్టింది.

సికింద్రాబాద్‌లో కూడా ఇలాంటి ఊరేగింపులే తీయబడి కర్బలామైదాన్ వద్ద హుసేన్‌సాగర్ చేరాయి.

## హంగెరీతో ఇండియా వ్యాపారం రెట్టింపు

### త్వరలో ఒప్పందంపై సంతకాలు జరుగగలవని శ్రీ మనూభాయిషా

నేడు వాటికన్ భవనంలోని పరిశుద్ధ అపస్తులసంఘగల తన మూల గదిలో తనకు సంప్రదాయమైన ఇష్టదేవుని చుట్టూ పోప్ కన్నుమూశారు. ఆ సమయానికి పలువురు సుప్రసిద్ధులు ప్రజలే కాక ఆయన చెల్లెలు, ముగ్గురు సోదరులు కూడా వోజరై ఉన్నారు.

పోప్ జాన్ 1881 నవంబరు 25న జన్మించారు. ఆయనకు మరో 9 మంది తమ్ముళ్లు-చెల్లెళ్లు ఉన్నారు. మొదటి ప్రపంచ సంగ్రామంలో ఆయన మెడికల్ కోర్ సార్జెంట్‌గా పనిచేశారు కూడా.

23వ పోప్ జాన్ (81) నేడు కూడా మృత్యువుతో పోరాడారు. నేటి అర్ధరాత్రి ఒక డాక్టర్ ప్రకటించిన అభిప్రాయం ప్రకారమైతే ఆయన మస్తిష్కావయంలోగానే మరణించే సూచనలున్నట్లు తెలుపబడ్డాయి. గత నాల్గు దినాలుగా ఆయన మరణశయ్యపై ఉన్నాడంటే ఆయన దృఢకాయుడు కావడమే కారణమని అన్నారు. ముగ్గురు ఆయనకు పని చెయ్యవలసి ప్రార్థనలు జరుపడం తప్ప చేసేదేమీలేదని డాక్టర్లు నేటికీ భయమే తెలిపారు. ఆయనకు నేరు అనలు స్మారకమేలేదు; బాధకూడా తెలియని ఆదివారంలో నేరంతాగనిపోయారు.

## గోవాను మహారాష్ట్రలో లీనం చేయాలి

మహారాష్ట్ర జర్నలిస్టుల సంఘ అభ్యర్థన

అహమ్మదనగర్, జూన్ 3

ఇక్కడ రెండు రోజుల పాటు జరిగిన మరాఠి పత్రికా రచయితలమహాసభ మహారాష్ట్రంలో గోవాను ఎట్టి ఆలస్యం లేకుండా వెంటనే విలీనము చేయాలని కోరుతూ తీర్మానం చేసింది. గోవాసహితంగా మహారాష్ట్రతోకలసి ఉన్నది. ఈ యదార్థాన్ని కాదని సమస్యను క్లిష్టం చేయడం సరికాదు అని ఈ తీర్మానంలో చెప్పబడినది. గోవాను ప్రత్యేకంగా ఉంచడం సరికాదనిగూడా ఈమహాసభ అభిప్రాయపడినది.

పటాస్కర్ ఫార్ములా ఆధారంగా మహారాష్ట్ర మైసూర్ సరిహద్దు వివాదాన్ని త్వరలో పరిష్కరించాలని ఈ సభ ఇంకొకతీర్మానంద్వారా కోరింది. భారత భూభాగం నుండి చైనాదురాక్రమణదారుల తరిమివేత కృషిలో ప్రభుత్వానికి పత్రికా రచయితలు సంపూర్ణంగా సహాయసహకారాలఇవ్వగలరని గూడా ఈ సభ తెలిపింది. ప్రభుత్వం చిన్న పత్రికలకు సహాయాన్ని ఇవ్వడానికై స్మాల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్స్ కార్పొరేషన్‌ను ఏర్పరచాలని కోరింది.

## మెదక్ జిల్లాలోని రైతులకు 12 ఆయిల్ ఇంజన్‌లు సప్లయి

మెదక్, జూన్ 3

జిల్లా కలెక్టరు శ్రీ సి.ఎన్. శాస్త్రి అధ్యక్షతన మెదక్ జిల్లా పరిషత్తు ప్రథమ, ద్వితీయ స్థాయీ సంఘసమావేశాలు మే 30వ తేదీన జరిగినవి. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. జాగారెడ్డి ఈ సమావేశానికి హాజరయినారు.

జిల్లా అంతటిలో 6468 మణుగుల మేలురకం విత్తనాలు పంపిణీ కాగా వాటిలో 4350 మణుగులు రామాయంపేట పంచాయతీ సమితి పంపిణీ చేసిందని కలెక్టర్ అన్నారు. ఈసమితి చేస్తున్నకృషిని ఆయన ప్రశంసించారు. మిగతా సమితులు దీన్ని ఆదర్శంగా తీసుకొని కృషిచేయాలని కలెక్టర్ సలహా యిచ్చారు. రోడ్ల నిర్మాణములోనూ రామాయంపేట సమితి అగ్రస్థానాన్ని అలంకరించిందన్నారు.

12 ఆయిల్ ఇంజన్‌లు, 46 వేల రూపాయలు వ్యయంగల 22 ఎలక్ట్రిసిటీ పంప్ సెట్లు ఈ జిల్లాలో అవసరమున్న రైతులకు సప్లయి చేయవలసిందిగా కలెక్టరు జిల్లా వ్యవసాయ శాఖాధికారిని ఆదేశించారు.

తొమ్మిది పశువైద్య చికిత్సా భవనాలు నిర్మించేందుకు జిల్లా పరిషత్తు నిధులనుండి మంజూరు పొందడానికి ప్రభుత్వానికి సిఫారసు చేయాలని స్థాయీసంఘం నిర్ణయించింది.

ఒక్కొక్క భవనాని నిర్మాణానికి 4వేల రూపాయలు ఖర్చు అవుతే, వాటిలో రెండువేల రూపాయలు ఆ ప్రాంతపు ప్రజలు భరించవలసి ఉంటుంది.

## జమిస్థాన్‌పుర ఉన్నతపాఠశాల

ఉన్నత శాతములో హెచ్.ఎస్.సి. ఫలితాలు

హైదరాబాద్, జూన్ 3

మషీరాబాదులోని జమిస్థాన్‌పుర ప్రభుత్వోన్నత పాఠశాలనుండి మార్చి 1963 లో హెచ్. ఎస్. సి. పబ్లిక్ పరీక్ష నిచ్చిన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులయ్యారని తెలియుచున్నది. తెలుగుమీడియంలో 65 శాతం ఉత్తీర్ణులనియు, అందు ప్రథమశ్రేణిలో ఒకరు, రెండవ శ్రేణిలో తొమ్మిదుగురు ఉత్తీర్ణులయ్యారనియు తెలుస్తోంది. హైదరాబాదు నగరములో అత్యధికముగ వెనుకబడియున్న ప్రాంతములో నుండి అధిక సంఖ్యలో కార్మికుల బాలురు పఠించుచుండిన పాఠశాల హెచ్. ఎస్. సి. ఫలితాలు విద్యాలయపు చరిత్రలో ప్రథమమని పరిగణింప బడుచున్నది.

## జగిత్యాలలో ఆక్టాయ్ పన్ను

వచ్చేనెల 15 నుంచి అమలు

హైదరాబాదు, జూన్ 3

ఇటీవల జరిగిన జగిత్యాల మున్సిపల్ కమిటీ ప్రత్యేక సమావేశంలో వచ్చేనెల 15 వ తేదీనుంచి జగిత్యాల మున్సిపల్ పరిహద్దులలో ఆక్టాయ్ పన్ను ప్రవేశపెట్టాలన్న నిర్ణయము తీసుకోబడినది. ఇతర ప్రాంతాలనుంచి వాడకమునకుగాని అమ్మకమునకుగాని ఇక్కడకు దిగుమతి అయ్యే కొన్ని నిర్ణీతవస్తువులపై ఈ పన్ను విధించుటకు మున్సిపల్ కమిటినిశ్చయించింది. ఆర్మూర్ లో ఈనెల 11 నుంచి అమలు

ఆర్మూరు మున్సిపల్ అధీన ప్రాంతాలలో ఈ నెల 11 వ తేదీనుంచి ఆక్టాయ్‌పన్ను అమలులోకివస్తుంది.

శోభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ త్వాదశి
ఉ 7-50 స్వాతి రా 9-5
రా వ 8-20 మొ: 5-7 వరకు
(శాలివాహన శకము: 14-8-1885)
4-6-1963 మంగళవారము

" శూరమును నడరమును
దత్పరమును నెఱింగితి
విశోక భయమోహుం
డవై కురువర యాని
శ్రేయస కరప్రబో
ధంబు నూఁదు గాఢా
దరతన్."

—భారతము (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

4 జూన్ 1963

మంగళ వారము


## మన విద్యా సమస్యలు

—(o)—

కొద్ది రోజులలో విద్యాసంస్థలు తెరువబడగలవు. ప్రతి సంవత్సరము వలెనే ఉత్తమ విద్యాబోధన జరుగు పాఠశాలలో ప్రవేశమును సంపాదించుటకు విద్యార్థులు, వారి పోషకులు పడు ప్రయాస ఈ ఏడు అధికముగా ఉండగలదు. విద్యాబోధన బాగుగా ఉండగలదు కావుననే ప్రయివేటు పాఠశాలలపై ఉండునంత ఒత్తిడి సహజముగా ప్రభుత్వము నిర్వహించు పాఠశాలలపై ఉండబోదు. ప్రభుత్వ పాఠశాలలు మూడవ తరగతి గైలు పెట్టెల వంటివి; అందువల్లనే కొద్దిపాటి ఆర్థిక స్తోమతకలవారుగూడా ఇంగ్లీషు మీడియంకల ఏ మిషనరీ స్కూళ్లలోనో లేక ఇతర ప్రయివేటు పాఠశాలలలోనో తమ పిల్లల చదివించుటకు ప్రయత్నిస్తారన్న అభిప్రాయము ఏర్పడినది.

విద్యా సంస్థలలో బోధనా స్థాయి పెరుగాలని పరీక్షలలో తప్పువారి శాతమును తగ్గించాలని ప్రతివారు అనువారే కాని విద్యాసమస్యల గ్రహించి వానికి సరియగు పరిష్కార మార్గముల ఆలోచించు పాలకులుకాని లేక ఆ సమస్యల పరిష్కారమునకు హృదయ పూర్వకముగా కృషి చేయు అధికార్లుగాని స్వల్పమే. అందువల్లనే నేడు ప్రచారమునకు, ప్రసంగములకు విలువ తగ్గిపోయినది. దేశఅభివృద్ధికి విద్యాస్థాయి పెరుగవలెను. విద్యాస్థాయి పెరుగవలెనన్న శిక్షణ పొందిన అనుభవముగల ఉపాధ్యాయులు కావలెను. సమర్థులగు ఉపాధ్యాయులను కోరునప్పుడు వారికిఇచ్చు వేతనములు ఆకర్షకముగా ఉండవలెను; లేనిచో ఈ వృత్తిలో సమర్థులయిన వారు ప్రవేశించబోరు. సాధారణముగా ఉద్యోగము దొరకనిచో, అధ్యాపక వృత్తిని ఆశ్రయించుట జరుగునన్న వాడుక కలదు.

ఈమధ్య హైదరాబాదు నగరములో వారము రోజుల పాటు జాతీయ ప్రాథమిక విద్యా సదస్సు జరిగినది. ఈ సదస్సులో జరిగిన చర్చలు, ప్రభుత్వమునకు అందింపబోవు సిఫారసులు నిర్మాణాత్మకముగా ఉండి ప్రాథమిక విద్యా వ్యాప్తికి దోహదకారి కాగలవని మేము ఆశిస్తున్నాము. ప్రాథమిక విద్యయే భవిష్యత్తుకు పునాది కావున ప్రాథమిక విద్యాబోధన సమర్థులగు ఉపాధ్యాయులద్వారా సమర్థముగా జరుగునటుల చూచుట అవసరము.

నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం క్రింది కి వచ్చు వయస్సు బాలుర పాఠశాలల్లో చేర్పించు విషయమున ఆంధ్ర ప్రదేశ్ మూడవ పంచవర్ష ప్రణాళికలోని తొలి సంవత్సరమునకై నిర్ణయించు కొనిన లక్ష్యాన్ని పూర్తి చేసుకున్నది. ఇది సంతోషకరమైన విషయమే. కాని దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి పేర పొదుపుచర్య అని తొలగించిన 1500 ఉపాధ్యాయుల తిరిగి ఉద్యోగములలోనికి తీసుకొనుట ఎంతవరకు పూర్తి అయినదో ఇంకా తెలియదు.

పెరుగుతున్న జనాభాకు అనుగుణ్యంగా విద్యా సౌకర్యాల విస్తరణ జరుగడంలేదు. నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాన్ని ప్రవేశపెట్టుటతో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచవలసినది పోయి ఉన్న ఉపాధ్యాయులతోనే పని తీసుకొనదలవడం, కొందర్ని తొలగించడముతో విద్యాస్థాయి మరింతగా దిగజారు తున్నది. భవనాల కొరత కారణంగా ఉన్న పాఠశాలలలోనే ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు ప్రవేశ అవకాశాన్ని కల్పించేందుకు షిఫ్టు పద్ధతిని ప్రవేశపెట్టడం ఆహ్వానింపదగినదైనా అదనముగా ఉపాధ్యాయులను నియమించక ఉన్న ఉపాధ్యాయులతోనే పని తీసుకొంటుండటం విద్యాస్థాయి దిగజారి పోవడానికి మరో కారణము.

తెలంగాణ ప్రాంతములో విద్యాస్థాయి దిగజారుడుగా ఉండటానికి మూడవ కారణం ప్రాంతీయ భాషా గ్రంథ పూర్వం పెట్టిన పరీక్షల ప్యాసయినా ప్యాసు కాకపోయినా ప్రమోషన్లు ఇస్తుండటం. ఇందువలననే అసమర్థులగు వారంతా జాతి అభివృద్ధికి మూలమనదగు విద్యాశాఖలో గూడుకట్టుకొని పోయి దేశప్రగతిని నిరోధించుతున్నారు. ఈ అన్ని అవస్థలకు తోడు మూడవ తరగతి నుండే ఇంగ్లీషును ప్రవేశ పెట్టుటకు ప్రభుత్వం నిర్ణయించడం విద్యాస్థాయి దిగజారడానికి మరొక కారణం కాగలదు. మూడవ తరగతి విద్యార్థులకు మాతృభాషే సరిగా రానప్పుడు ఇంగ్లీషును ప్రవేశపెట్ట నిర్ణయించడం ఎంత నిష్ప్రయోజకంగా ఆలోచించినా అసమంజసంగా కాన్పించక తప్పదు.

విద్యార్థులకు మాతృభాష తర్వాత జాతీయ భాష, ఆ తరువాత అంతర్జాతీయ భాష అగు ఇంగ్లీషు బోధన అవసరమే. జాతీయభాష అగు హిందీని ప్రాథమిక స్థాయిలో ప్రవేశపెట్టుతూ, ఇంగ్లీషును మాధ్యమిక స్థాయిలో ప్రవేశ పెట్టుట ఒక విధముగా సరిగా నుండగలదని మా అభిప్రాయము. ఇంగ్లీషు ప్రయోగమును మాధ్యమిక స్థాయి నుండే ప్రారంభించుటకు ప్రతి జిల్లాలో ఒక ఇంగ్లీషుమీడియం స్కూలును స్థాపించుటకు పూనుకునేబదులు రాష్ట్రప్రభుత్వము విద్యా సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక చర్యల తీసుకొనవలెను. విద్యా సౌకర్యాల హెచ్చింపునకు పాఠశాలలలో కేవలం షిఫ్టు పద్ధతుల ప్రవేశపెట్టడంమాత్రమే చాలదు; అదనముగా ఉపాధ్యాయుల నియమించ వలెనని మా సూచన.

# అప్రతిహతమైన జాతీయ సేనా నిర్మాణమే మన తక్షణకర్తవ్యం

### ఎన్.సి.సి. ఇన్స్ట్రక్టర్ల పెరేడ్‌లో విద్యామంత్రి ఉద్బోధ

హైదరాబాద్, జూన్ 3

నిన్నటి సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయం "ఇ" హాస్టల్‌లో జరిగిన యూ. ఓ. సరియు సార్జెంట్ మేజర్ ఇన్‌స్ట్రక్టర్ల శిక్షణ ముగింపు విన్యాసోత్సవ సందర్భంలో, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు ప్రసంగించుచు భారతదేశ గత చరిత్రలో దేశరక్షణావశ్యకత ప్రజానీకానికి చెందిన బాధ్యతగ పరిగణింపబడక, ఏదో కేవర్గమునకుచెందినదిగా భావింపబడుచుండుటచే, భారత దేశ మనేక మార్లు విదేశ దండయాత్రలకు గురి అయినదనియు, స్వాతంత్ర్యానంతరం మహత్తరమయిన జాతీయసేనా నిర్మాణము దేశరక్షణ దృష్ట్యా ప్రతిపౌరుని కర్తవ్యంగా పరిగణింప బడినదని వ్యక్తంచేశారు. చైనా దండయాత్రానంతరము ఎన్. సి. సి. ఉద్యమము దేశరక్షణ కృషిలో రెండవ శ్రేణిగా పెంపొందింప బడుచుండుటచే నేడు విద్యానంతుల కర్తవ్యము రక్షణ రంగంలో తగు నాయకత్వము వహించుటయేనని శ్రీరాజు ఉద్ఘాటించారు. రాబోయే సంవత్సరమునుండి విశ్వవిద్యాలయములలో దృఢకాయులైన యువకులను ఎన్. సి. సి. శిక్షణ నిర్బంధము చేయు కార్యక్రమము దృష్ట్యా, భారతదేశములోని విశ్వ విద్యాలయములలోని 3/4 మిలియన్ విద్యార్థులకు యీ పథకము విస్తృతము చేయతదుననియు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతమున్న 30000 ఎన్. సి. సి. కేడెట్ల సంఖ్య వచ్చే సంవత్సరాంతానికి 56000కు పెరుగగలదని విద్యామంత్రి సూచించారు. దేశములో అత్యవసర పరిస్థితి యున్నను లేకపోయినను, ఎన్. సి. సి. శిక్షణ విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వములలోనే గొప్ప మార్పును చేకూర్చగలదనియు, సమర్థవంతమయిన జీవితమునకు మిలిటరీ శిక్షణ మిక్కిలి దోహదము కలుగచేయగలదని పేర్కొంటూ, ఇన్‌స్ట్రక్టర్లచే ప్రదర్శింపబడిన విన్యాసము, ప్రదర్శనలు ప్రశంసనీయముగనున్నవని అభినందించారు.

ఎన్. సి. సి. ఆంధ్ర సర్కిల్ బ్రిగేడియర్ ఎయిర్ కమొడోర్ శ్రీ సి. సత్యనారాయణ స్వాగతోపన్యాసములో ఎన్. సి. సి. శిక్షణ కార్యక్రమము భారతదేశ రక్షణలో క్రొత్త అధ్యాయాన్ని సృష్టించిందన్నారు. 1950 సంవత్సరము నుండి ప్రగతిని వివరించారు. మార్చి పాస్టువందనాన్ని విద్యామంత్రి స్వీకరించిన పిమ్మట బాయ్‌నెట్ ఛార్జి జరిగింది. ఆఖరున వాస్తవికమయిన యుద్ధప్రదర్శనాన్ని ప్రదర్శించారు. ఎయిర్ పోర్సు బ్యాండు ఆనుసరిమగ, క్యాంపు కమాండెంట్ మేజర్ డి. యస్. రావు క్యాంపును నిర్వహించారు. డిప్యూటీ కమాండెంట్ మేజర్ శ్రీ యస్. శ్రీమన్నారాయణ, లెఫ్‌టినెంట్ శ్రీ పి. కోటేశ్వరరావు (అడ్జుటెంట్), లెఫ్‌టినెంట్ రాఘవేంద్రరావు, లెఫ్‌టినెంట్ నాందేడ్‌కర్, లెఫ్‌టినెంట్ శ్రీ వి. రామానుజం, లెఫ్‌టినెంట్ శ్రీ వై. వి. చలపతిరావు, లెఫ్‌టినెంట్ రాఘవేంద్రరావు ప్రభృతులు అతిథులకు ఆహ్వానం తెలిపారు. మే 6న ప్రారంభమయిన క్యాంపు జూన్ 4న సమాప్తమగును. రాష్ట్రంలోని 223 కేడెట్లు పెరేడ్‌లో పాల్గొన్నారు. (ప్ర. వి.)

## మాస్కోలో భారతీయ ఇంజనీర్లు

మాస్కో, జూన్ 3

ఉత్తర ప్రదేశ్‌లోని హర్‌ద్వార్ వద్ద నిర్మించబడనున్న భారీవిద్యుత్ పరికరాల కర్మాగార భావి నిర్మాతలైన కొందరు భారతీయ ఇంజినీర్లు యిటీవల మాస్కోకువచ్చారు. ఈ నిపుణులు లెనిన్ గ్రాడ్‌లోని కర్మాగారాలలోనూ, డిజైనింగు సంస్థలలోనూ శిక్షణ పొందుతారు.

సోవియట్ భారత ఒడంబడిక ననుసరించి, లెనిన్ గ్రాడ్ డిజైనింగు సంస్థలో, యీ కర్మాగారానికి సవివరమైన ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయడంలో భారతీయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సంస్థ యీ కర్మాగారానికై ఇంజినీర్లనూ, సాంకేతిక నిపుణులనుతర్ఫీదు చేయడంలో చాల కృషి జరిపింది. ఈ సంస్థ కోరిక ననుసరించి సోవియట్ సంస్థలు యీ కర్మాగారంలో టర్బయినులను డిజైన్ చెయ్యడంలో భారతీయ ఇంజినీర్లకు శిక్షణ యివ్వడానికై వియన్ ప్రదేశములనూ, ఒక రష్యన్ భాషాపాఠ్యాయుడిని ఖాంతగేశం పంపించాయి. ఎల్ట్రికు మోటార్స్ ప్రదేశానికి త్వరలో భారత దేశానికి వస్తారు. ఇందువల్ల భారతీయ నిపుణులకు అవసరమైన పరిజ్ఞానం ఏర్పడుతుంది. సోవియట్ దేశంలో వారి శిక్షణాకాలం తగ్గుతుంది. మొదట 200 మంది భారతీయ ఇంజినీర్లు. డిజైనర్లు సోవియట్ దేశంలో శిక్షణ పొందుతారు. వీరు హర్‌ద్వార్ కర్మాగారంలో వివిధ రకాల టర్బయినూ, విద్యుత్ యంత్రాలను డిజైన్ చేసే భారతీయ సంస్థలలో వుంటారు.

భారతీయ ఇంజినీర్ల రెండవ జట్టు జూన్‌లో సోవియట్ దేశానికి వెళ్తుంది. ఆ తరువాత మరికొందరు వెళ్తారు.

## కొత్త పద్ధతిలో వెల్డింగ్

మాస్కో, జూన్ 3

రెండు లోహాలను అతకడానికి లోహాన్ని వేడిచేసి కరిగించాలని మనకు తెలుసు.

కాని అందుకు విద్యుచ్ఛక్తిగాని గ్యాస్‌గాని బాగా కర్చవుతుంది, లోహం లక్షణాలు కూడా కొంత దెబ్బతింటాయి, కాబట్టి లోహాన్ని కరిగించకుండా చల్లగావున్నస్థితిలోనే వెల్డింగు చేయాలని శాస్త్రవేత్తలు కృషి చేసి కృతకృత్యులయారు.

ఈ కొత్త పద్ధతి ప్రకారం, ఏఏ భాగాలను అతక వలిసివున్నదో వాటిని తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తారు. అటువంటి అధిక ఒత్తిడి వల్ల లోహంకరిగి దూళితో కూడిన దానిపై పొరతొలగిపోతుంది. లోపలనున్న స్వచ్ఛమైన పొరలు ఒకదానితో ఒకటి కలుస్తాయి వాటి అణువులు ఏకమవుతాయి. ఆ విధంగా రెండు లోహపు భాగాలను అతకవచ్చును.

సోవియట్ దేశంలో యీ పద్ధతి ప్లేటినియమ్‌తో లోహకార్బన్ స్టీల్, స్టెయిన్‌లెస్ స్టీల్ ఎల్యూమినియమ్ లోహాలను అతుకుతున్నారు. కార్బానాలలో సాధారణంగా ఎల్యూమినియమ్, రాగి లోహాల నతకడానికి యీ పద్ధతి అనుసరించబడుతూంది. మున్ముందు కాలములో బ్రిడ్జీలూ, విమానాలు, గొట్టాలు, ఫర్నిచర్ మొదలయినవాటి వెల్డింగు పని యీ పద్ధతిలో జరుగుతుంది.

## "సంగం"లో గ్రామ సహాయకులకు శిక్షణ

షాద్‌నగర్ సమితిచే

3 రోజులపాటు శిబిరంనిర్వహణ

షాద్‌నగర్, జూన్ 3

షాద్‌నగర్ పంచాయతి సమితి బ్లాకుఆధ్వర్యాన సంగంగ్రామంలో గత నెల 27, 28, 29 తేదీలలో నిర్వహించబడ్డ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరంలో 46 మంది గ్రామ సహాయకులు పాల్గొన్నారు. బ్లాక్‌కు సంబంధించిన కార్యక్రమంలోని వివిధ అంశాలు ముఖ్యంగా వ్యవసాయ సర్వానికి సంబంధించిన విషయాలలో వారు శిక్షణ పొందారు.

సంగం గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ శైలం శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న గ్రామసేవకులలో వెలిజర్ల, బిజ లక్ష్మణ్‌సేట, పైర్ ఖాన్ పల్లి, కొండన్‌గూడెం, పుట్టాని గూడా పాఠశాలకు చెందిన గ్రామసేవకులు చేరివున్నారు. బ్లాకులోని వివిధ విస్తరణాధికారులు ఆయా అంశాలను గురించి శిబిరంలో గ్రామసేవక విద్యార్థులకు పాఠాలు చెప్పారు. మహబూబ్‌నగర్ ఆరోగ్య శాఖాధికారి డా. విజయమోహన్ రెడ్డి, సమితిఅధ్యక్షులు శ్రీ యం. రాంచంద్ రెడ్డి ఎం. ఎల్. ఏ; శిబిర వాసులనుద్దేశించి ఉపన్యసించారు. శిబిరం నిర్వహించబడ్డ మూడు రోజులలోను కంపోస్టు (ఎరువులు) సోకేజి పిట్లు త్రవ్వకం వాటిని యెలా పూడ్చటం మొదలైన వాటిని ప్రయోగాల ద్వారా చూపబడినవి. సాయం సమయాలలో సాంస్కృతిక ప్రదర్శనాలు నిర్వహించబడ్డాయి. ఆఖరురోజున శిబిర విద్యార్థులకు బి. డి. ఓ. పిడ్కోలు సందేశమిచ్చారు. సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజరు వందన సమర్పణ చేశారు.

## మహారాష్ట్రలో భూములు లేని రైతుల ఉద్యమం

అకోలా, జూన్ 3

మహారాష్ట్ర శాసన సభ సభ్యుడు జాంబవంత్‌రావుధోటే ఫార్వర్డ్‌బ్లాక్ భారత రక్షణ నిబంధనలక్రింద మొన్న యోత్‌మల్‌లో అరెస్టుచేయబడినారు. భూములులేనివారి ఆందోళన ఉద్యమ సందర్భంగా ఈఅరెస్టు జరిగింది.

## దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి బౌద్ధ మతస్తుల ఆక్షేపణ

కలకత్తా, జూన్ 3

దక్షిణ వియత్నాంలో బౌద్ధ మతస్తులను "హతమార్చినం"దురు ఇక్కడ సమావేశమైన బౌద్ధ మతస్తులు తీవ్రమైన ఆక్షేపణను తెలియజేశారు.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన బౌద్ధ మతస్తులు నిన్న ఇక్కడ సమావేశమయ్యారు.

బౌద్ధ మతస్తులుతమ మత పతాకాలను ఎగురవేయడానికి ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తున్నదని పేర్కొన్నారు.

సింహళం, తాయిలాండ్, బర్మా, జపాన్, టిబెట్, లావోస్, కంబోడియా, నేపాల్, దక్షిణ వియత్నాం, బ్రిటన్ దేశాలకు చెందిన బౌద్ధ మతస్తులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

బౌద్ధ మతస్తులకుగల ప్రాథమిక హక్కులను గౌరవించాలని దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

దక్షిణ వియత్నాంలో నెలకొన్న అసంతృప్తికర పరిస్థితిని తొలగించడానికి, అక్కడి బౌద్ధ మతస్తులు, ప్రభుత్వం మధ్యగల సంఘర్షణను పరిష్కరించేదుకుగాను ఒక ప్రతినిధి వర్గాన్ని ప్రధాన మంత్రి నెహ్రూ వద్దకు, మరో ప్రతినిధి వర్గాన్ని ప్రెసిడెంట్ దీన్హ్ దియమ్ వద్దకు పంపాలని ఈ సమావేశం నిర్ణయించుకొంది.

మత స్వాతంత్ర్యం, పౌర హక్కుల పరిరక్షణకు, ప్రస్తుత పరిస్థితిని పరిశీలించేందుకు రాజకీయాలకు సంబంధంలేని ఒక కమిటీని ఏర్పాటుచేయాలని ఈ సమావేశం మరో తీర్మానంలో నిర్ణయించింది.

## నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం అమలు

వివిధ రాష్ట్రాలలో ఎదురవుతున్న సమస్యలు

సికింద్రాబాద్, జూన్ 3

నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం క్రింద యెక్కువమంది ఉపాధ్యాయులు ఓరిస్సాలో నియమితులయ్యే సూచనలున్నట్లు తోస్తున్నది. కేరళలోని ప్రాథమిక పాఠశాలలలో అదనపు ఉపాధ్యాయ పదవులను సృష్టించే అధికారం ఆయా జిల్లా విద్యాశాఖాధికారులకు సంక్రమింపచేయబడినది. మైసూరులో నిర్బంధ ప్రాథమికపథకం అమలుపరచే విషయంలో యెదురైన లోటుర్జకొరతను తొలగించుటకై పదవీ విరమణచేసిన ఉపాధ్యాయులను రాష్ట్రప్రభుత్వం తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవటంవల్ల పథకం జయప్రదము కావడానికి అవకాశమేర్పడింది. బిహారులో ఈ పథకం అమలు కార్యక్రమం అపయోగాత్మకముగా ప్రైవేటు స్కూళ్ళకు యివ్వబడినది. మహారాష్ట్రలోని ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులు తమ వేతనాలను పెంచాలని డిమాండ్ చేసినందువల్ల అక్కడి ప్రాథమిక పాఠశాలలలో షిఫ్టుపద్ధతి ప్రవేశపెట్టబడినది. కాశ్మీర్ రాష్ట్రములోనిబడియోడుగల పిల్లల నివాసాలు చాలావరకు కొండగుట్టలపై భాగాన వుండటంవల్ల అక్కడి నుంచి వారిని పాఠశాలలకు చేరవేసే సమస్యను విడ్డల తలిసంఘాలు లేదుర్కొనవలసి వస్తున్నది. భారతదేశములో అమలుజరుగుతున్న నిర్బంధ ప్రాథమిక విద్యాపథకానికి సంబంధించిన కృషిఫలితాలలోని కొన్ని వాస్తవిక విషయాలు యిక్కడజరిగిన నిర్బంధ ప్రాథమిక విద్యకుసంబంధించిన తృతీయ జాతీయ గోష్ఠిలో నివేదించబడ్డాయి. ఈ గోష్ఠి మొన్నటితో ముగిసింది.

## దేశ రక్షణభారం వహిస్తున్నది మీరే

సైనికులకు రక్షణమంత్రి ఉద్బోధ

గాంగ్‌టక్, జూన్ 3

కష్టించి సంపాదించబడిన స్వాతంత్ర్యాన్ని రక్షించేవారు మీరేనని ఇక్కడగల సైనికుల నుద్దేశించిమాట్లాడుతూ రక్షణమంత్రి వై. బి. చ్యవన్ అన్నారు.

దేశప్రజలు మీకొరకు మీరక్షణ కృషిని బలపరచుటకు నిరంతరం పని చేస్తున్నారని వీరు తెలిపారు. ప్రజలందరిదృష్టి దేశసరిహద్దుల రక్షిస్తున్న మీపై ఉన్నది. వారిసుఖశ్రేయస్సుకు మీరు శాంతిని మీకొరకు తెచ్చారుఅన్నారు.

నార్థు కమాండర్ ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ కుమార్ మంగళం భారత రక్షణమంత్రి వెంట వచ్చారు. ఇక్కడి పొలిటికల్ ఆఫీసర్ ఐ. జి. బహదూర్ రక్షణమంత్రికి స్వాగతం చెప్పారు.

జరుగుతున్న చరిత్ర:-

## ఆఫ్ఘనిస్తాన్ - పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం

రెండు సంవత్సరాల అనంతరం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలమధ్య సంబంధాలు మళ్ళీ కుదుట పడుతున్నాయి. కాబూల్ నగరంలో జరిగిన సంప్రదింపులఫలితంగా వాణిజ్య, రవాణా సంబంధాలను తిరిగి ఏర్పాటు చేసుకోవాలని ఈరెండు దేశాలు నిశ్చయించుకున్నాయి. ఈ సంబంధాలు 1961 సెప్టెంబర్‌లో భగ్నమయిపోయినవి. ఇరాన్ రాజు ప్రతిపాదనను పురస్కరించుకుని కాబూల్‌లో ఇప్పుడు చర్చలు జరిగాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించాలని ఇరాన్ రాజు 1961 నుంచీ ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయితే ఆ ఉభయదేశాలమధ్య ఏర్పడిన రాజకీయ వివాదం పరిష్కారానికి లొంగకపోవడం నుంచి ఆయనలోగడ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

ఇప్పుడు కుదిరిన ఒప్పందమయినా రాజకీయ వ్యవహారానికి సంబంధించిందికాదు. అంటే ఆఫ్ఘనిస్తాన్ వ్యవహారం ఇంకా పరిష్కారమవ లేదన్నమాట. కాని ఈ ఒప్పందాన్నిబట్టి ఒక్క విషయం స్పష్టమవుతున్నది. ఈ పక్షాలు నిస్తాన్ వ్యవహారాన్ని ఆర్థిక విషయాలతోనూ, రవాణాసంబంధాలతోనూ ముడిపెట్టకుండా ఉండడానికి ఆ ఉభయ దేశాలు సమ్మతించాయి.

ఆఫ్ఘనిస్తాన్‌కి అన్నివైపులాపరికొన్ని ఇతర దేశాలు ఉన్నాయి. సముద్ర తీరం ఎక్కడా లేదు. కనుక తమ సరుకులను సముద్రతీరానికి చేరవేయాలి అంటే ఏవో ఇతర దేశాలగుండా స్వేచ్ఛగా రవాణా చేసుకోడానికి వీలుండాల్సి వస్తుందన్నమాట. ఆఫ్ఘనిస్తాన్‌నుంచి దేశాలకి సరుకు చేరవేసుకునే సదుపాయం పొరుగు దేశాలవారు కల్పించడం అంతర్జాతీయ వ్యవహారాలలో తిరాజు. నేపాల్ విషయంలో భారతదేశంఅనుసరిస్తున్న పద్ధతి ఇదే. కాని పాకిస్తాన్ మాత్రం రాజకీయ మయిన ఒక వివాదాన్ని పురస్కరించుకుని ఆఫ్ఘనిస్తాన్‌కి అలాంటి సదుపాయం లేకుండాచేసింది.

దీని ప్రయోజనం ఏమిటో స్పష్టమే రాజకీయ వివాదాన్ని పరిష్కరించుకొనేట్టు ఆఫ్ఘన్‌స్తాన్‌పైన ఒత్తిడి తేవడం. కాని ఆఫ్ఘనిస్తాన్ రెండు సంవత్సరాలపాటు ఈ దిగ్బంధాన్ని తట్టుకుని నిలబడగలిగింది. ఆఫ్ఘన్ ప్రజలకి గల జాతీయ అభిజాత్యానికీ, ఏరాజ్యకూటమితోనూ పొత్తుపెట్టుకోరాదన్న వారి వైదేశిక విధానం సఫలతకూ ఇది చక్కటి నిదర్శనం. రోజుకు మూడు లక్షల రూపాయల కొప్పున వాణిజ్యములో నష్టం వస్తూండేనప్పటికీ కూడా ఆఫ్ఘన్ ఆర్థిక వ్యవస్థ పురోగమించగలిగింది అంటే అది నిజంగా యెంతో ఆశ్చర్యకరమైన విషయమే.

పాకిస్తాన్‌కీ ఆఫ్‌గనిస్తాన్‌కీ మధ్య రాజకీయ వివాదానికి అసలు ఆస్కారమయినది. ఆఫ్‌గనిస్తాన్‌కీ బ్రిటన్‌కీగల సంబంధాలు. 1947 లో పాకిస్తాన్ రూపొందిన తర్వాత ఖైబర్ కనుమ ప్రాంతంలోనూ, వాయవ్య సరిహద్దు జిల్లాల్లోనూ నివసించే ఘల్జాలు తమకు విడిగా ఒకరాష్ట్రం ఏర్పడాలని కోరారు. వీరి స్వయం నిర్ణయాధికారాన్ని ఆఫ్‌గనిస్తాన్ బలపరిచింది. అయితే పాకిస్తాన్ మాత్రం ఆఫ్‌గనిస్తాన్-బ్రిటిష్ ఇండియాల సరిహద్దుగా దురాండ్‌రేఖ 1993 లో ఏర్పాటయిపోయిందని వాదించారు.

ఈ వాదాన్ని ఆఫ్‌గనిస్తాన్ నిరాకరించింది. 1893 వ సంవత్సరపు ఒప్పందానికి ఘల్జాన్‌లు కట్టుబడిఉండవలసిన అవసరం పడి ల



## హైదాబాద్-ఎ

బుధవారం జూన్ 5

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత 6-45భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 తె.ఆర్. ప్రేమ, తె.ఆర్. గోదామణి. 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 సీతాకృష్ణ స్వామి: వీణ, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజము, 1-30 రావూరావ్ బోపీ:ఖయాల్, 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు రిలే, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు రిలే, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 దాన్ సబాన్ (పింటి) భారతీయ సాహిత్యమే మీరభాష్య: కన్నడ సాహిత్యమే ప్రసంగం (పింటి)మాన్విసుసింహరావు, 7-30 హైదరాబాదు రిలే, 7-45 ప్రసంగము ఉర్దూ, 7-55 విశాల సంగీతం, 8-00 నాటిక (విజయవాడనుండి రిలే), 8-30 ఢిల్లీ నుండిరిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండిరిలే, 9-45 సంగీతం, 10-00 రావూరావ్ బోపీ: ఖయాల్, 10-35 ప్రసార సమాప్తి.

## హైదాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ రిలే, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ రిలే, 9-00 ప్రసార సమాప్తి.

## వైస్రాయ్ పులశాతం పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 2

1947 నుండి 1961 వరకూ రెడ్ బ్లాండ్స్ జనాభా 90 లక్షల నుండి 110 లక్షలకు పెరిగింది. అంటే గత కన్నా 20 శాతం అధికమై దన్నమాట. క్రీస్తు పుట్టాక చేసిన వివిధ పరీక్షలను పరిశీలిస్తే జనాభాలో 40 శాతం గోండ్ కాబలిస్టులు, 28 శాతము ప్రొటెస్టంట్లు మూడు పాయింట్ ఆరు శాతం ఇతర వర్గాలు, జనాభాలో పులశాతము 4 శాతం యేమో వర్గానికి చెందినవారు. గత పదు నాలుగు సంవత్సరాలలో రోమన్ కాథలిక్కులు ఇరవై ఎనిమిది శాతం, ప్రొటెస్టంట్లు ఇరవై రెండు శాతం పెరిగారు పులశాతానికి చెందినవారు ఇరవై ఎనిమిదవ శాతం పెరిగారు.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ రిలే, 2-00 ఆర్. ప్రేమ, తె.ఆర్. గోదామణి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ రిలే, 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సీతాకృష్ణస్వామి: వీణ, 8-00 హైదరాబాదు ఎ రిలే, 9-15 ఆంగ్లంలో 9-30 హైదరాబాద్ ఎ రిలే, 10-00 సంగీతామృతం ఎ.తె.సి. నటరాజన్: క్లారినెట్ తిరుగోకర్ణము కె. చెల్లయ్య తోలు, 10-30 హైదరాబాద్ ఎ రిలే, 10-35 ప్రసార సమాప్తి.

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటిలోకం, 7-20 చతురంగం కదంబ కార్యక్రమము, 7-30 వి. లక్ష్మీనరసమ్మ: వీణ, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాదు ఎ రిలే, 8-30 హైదరాబాదు ఎ రిలే, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే), 1-30 భారతదేశము: నైనా భూతము రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష, 7-40 విశాల సంగీతము, 7-45 రణముందుధి దేశభక్తి పాటలతో 8-00 ఖడ్గతిక్కన నాటిక, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విశాల సంగీతం, 8-45 ఢిల్లీ నుండి రిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 లలిత సంగీతం: ఎ. సీత, ఎ. సత్యవతి, 10-00 వి. లక్ష్మీనరసమ్మ: వీణ, 10-35 ప్రసార సమాప్తి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## సాంకేతిక విద్యాశాఖ

## ప్రకటన

1963-64 సం. నకు హైద్రాబాద్, మలక్‌పేట గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ కామర్స్‌లో ప్రవేశములు.

I. అర్హులైన అభ్యర్థులనుండి, హైదరాబాద్ మలక్‌పేటలోని గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ కామర్స్‌లో కమర్షియల్ ప్రాక్టీస్‌లో డిప్లొమా కోర్సుకు ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తు ఫారములను హైద్రాబాద్, మలక్‌పేటలోని గవర్నమెంటు స్కూల్ ఆఫ్ కామర్స్, ప్రిన్సిపాల్ నుండి ఫారములు పొందుటకు స్కూల్ ఆఫీసులో, పనివేళలయందు రు. 0-25 న.పై. చెల్లించవలెను. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను 30-6-63 లోపు ప్రిన్సిపాల్ గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ కామర్స్ మలక్‌పేట, హైదరాబాద్‌కు అందజేయవలెను.

| క్రమ సంఖ్య | కోర్సు వివరములు | కోర్సు గడువు | కనీస విద్యాయోగ్యతలు |
|---|---|---|---|
| 1. | కమర్షియల్ ప్రాక్టీసులో డిప్లొమా. | 2 సంవత్సరములు | హెచ్. ఎస్. సి. ఎస్.ఎస్.ఎల్. సి. లేక ఏదయిన సమానమైన యితర పరీక్షలో ఉత్తీర్ణులు కావలెను. |

II. లెక్కలు, ఇంగ్లీషులో మంచి మార్కులు పొందిన వారికి ప్రాధాన్యత గలదు.

III. బోధనాభాష ఇంగ్లీషు,

IV. రాష్ట్రములోని ఆంధ్ర ప్రాంతపు నివాసులైన అభ్యర్థులకు స్కూలులో 25% సీట్లు రిజర్వు చేయబడినవి.

V. యోగ్యులైన విద్యార్థులకు భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులు, బర్సరీలు, ఫ్రీషిప్పులు, హాఫ్ ఫ్రీషిప్పులు యివ్వబడును.

VI. ఇతర విద్యాయోగ్యతలు మాచూలే. రక్షణ సైన్యంలోని జవాన్ల పిల్లలకు ప్రాధాన్యత యివ్వబడును.

VII. కోరేయెడల ఏ ఇతర వివరములు మరియు ఫీజుకు సంబంధించిన వివరములను ప్రిన్సిపాల్, గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ కామర్స్, మలక్‌పేట, హైద్రాబాద్ నుండి పొందవచ్చును.

హైదర్‌గూడ
హైద్రాబాద్ (ఆం-ప్ర)

(సం.) టి. ఆర్. దాస్.
డైరెక్టర్ ఇన్ ఛార్జి.



మాయా సబ్బు వాడిన మీకు ఆహ్లాదము కలుగును

# మాయా

మృదువు మరియు
సమృద్ధియుగు
నురుగు సున్ని
తమగు
పరిమళముగల
మాయా

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బాంబే.


# విద్యాప్రమాణాలు బాగుండాలంటే ఉన్నతార్హతలు గల ఉపాధ్యాయులుఅవసరం

## స్టేట్ టీచర్స్ యూనియను ప్రతి నిధుల సమావేశంలో శ్రీ జె. పి. నాయక్ అభిప్రాయం

సికింద్రాబాదు, జూన్ 3

మే 30వ తేదీన రాజమండ్రి పట్టణపు స్కూల్‌లో రాష్ట్రప్రభుత్వోపాధ్యాయసంఘ ప్రతినిధులతో, కేంద్రప్రభుత్వ ప్రాథమిక విద్యాసలహాదారు (శ్రీ) జె. పి. నాయకు ప్రసంగించుచు, దేశంలో విద్యాప్రమాణాలు ఉన్నతస్థాయినందాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నతార్హతలు గల ఉపాధ్యాయులను నియమించవలసిన ఆవశ్యకత యెంతైనా ఉన్నదని ఉద్ఘాటించారు విద్యారంగంలో పరిశోధనా కార్యక్రమములను, ఉపాధ్యాయ సంఘములు చేపట్టిన ఉపాధ్యాయునిలో బోధనా పాటవము అభివృద్ధి చెందగలదని, యీ సందర్భంలో రాష్ట్రప్రభుత్వోపాధ్యాయసంఘము నిర్వహించుచున్న స్టడీక్యాంపులు, పరిశోధన, ప్రచురణలను ప్రత్యేకంగా శ్రీ నాయకు ప్రశంసించారు.

సంఘపు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. యోగేంద్ర, కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డి. హైదరాబాదు నగర సంఘపు అధ్యక్షులు. శ్రీరామనరావు అంజుట్టి, హైదరాబాదు జిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ సి. రామయ్య, యూనియన్ పి-ఆర్-టి. శ్రీ బి- వి. రామకృష్ణారావు చర్చలలో పాల్గొనిరి-

ప్రాథమిక విద్యను పంచాయతీ సమితులు స్థానిక సంస్థలకు అప్పగించుట వాంఛనీయమాఅన్న విషయములో కేంద్ర ప్రభుత్వము త్వరలోనే తన పునర్నిర్ణయాన్ని ప్రకటించగలదని శ్రీ నాయకు వెల్లడించారు. నిర్బంధ ప్రాథమిక విద్యాలక్ష్యాలు నెరవేరవలెనన్న, దేశమంతటా ఉపాధ్యాయులు త్యాగంచేసి ప్రతిదినము 8 గంటలు పనిచేయవలెనని కోరారు- పాఠశాలలలో "షిఫ్టు" పద్ధతి ప్రాథమిక తరగతులలో ఉండవన్నదనియు విద్యాబడ్జెట్‌లో కోతవలన, మాధ్యమిక, ఉన్నతపాఠశాలలలో కూడ ఈ షిఫ్టు పద్ధతి తప్పనిసరియైనదని శ్రీ జె. పి. నాయకు వ్యక్తంచేశారు. అయితే తరగతి బాలుర సంఖ్య విపరీతముగ, ఉపాధ్యాయులు బాలురనిప్పత్తిని మించి పెరిగినందువలన, ఉపాధ్యాయుని పని భారము ఎక్కువైనందువలన సౌకర్యవేతనముల నివ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని శ్రీ జె. పి. నాయకు ఉద్ఘాటించారు. ప్రాతిపదిక విద్యా విధానము విఫలమగుటకు. సమర్థులైన ఉపాధ్యాయుల వసరమని శ్రీ నాయకు స్పష్టంచేశారు విదేశభాషా బోధనాంశమును శ్రీ నాయకు ప్రస్తావించి బాల్యదశలో ఎన్ని భాషలు నేర్చుకొనుటకైనా బాలబాలికలు సహజముగ శక్తినికలిగి ఉంటారనియు, ఆంధ్రప్రదేశ్‌లో 3వ తరగతి నుంచి, ఆంగ్లభాషా బోధనను సమర్థిస్తూ, తగు ఉపాధ్యాయులుంటే 1వ తరగతినుండి గూడ ఆంగ్లభాషను బోధింపవచ్చునని భావించారు, విద్యా నిర్వహణ రాష్ట్రప్రభుత్వాలకు అప్పగింపబడిన బాధ్యత కాబట్టి. వివిధ రాష్ట్రాలలో వివిధ స్వరూపములతో విద్యాకార్యక్రమములు నిర్వహింపబడుటమేలనియు, కేంద్రము సలహా దారుగనే పనిచేయుచున్నది కాని, రాష్ట్ర వ్యవహారములలో జోక్యం చేసికొనుట సిద్ధాంతరీత్యా ఆమోదింపదని స్పష్టంచేశారు. దక్షిణరాష్ట్రాల ఉపాధ్యాయసంఘాల జోనల్ కౌన్సిలును శ్రీ నాయకుఆహ్వానిస్తూ, యీ కౌన్సిలు ద్వారా విద్యాకార్యక్రమాలను సమన్వయపరచు అవకాశాలు విస్తృతముగ ఉండగలవని ఆశించారు- శ్రీ జె. పి. నాయకు రాష్ట్రోపాధ్యాయ సంఘ ప్రచురణలను, మేధావి సంచికలను ప్రధాన కార్యదర్శి శ్రీ యోగీంద్ర బహూకరించారు.

## భువనగిరిలో చక్కెర పంపిణీలో అవకతవకలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

భువనగిరి, జూన్ 3

పంచదార ప్రజలకు సక్రమముగా క్రమబద్ధంగా, పంపిణీ జరుగనందున భువనగిరిలో 10, 12 రోజుల నుంచి ప్రజలకు చాల ఇబ్బంది జరుగుచున్నది. జిల్లా కలెక్టరు భువనగిరికివచ్చిన సందర్భమున గోలకొండ పత్రిక విలేఖరి ఆయనను కలుసుకుని పంచదార ఇబ్బంది విషయాన్ని స్పష్టముగావిన్నవించడం జరిగింది. దానిపై కలెక్టరు స్థానిక అధికారులతో చర్చించి పంచదార పంపిణీలో ఇబ్బంది లేకుండా ప్రజలకు సరఫరాట్లు చూస్తాననియామీ నిచ్చారు.

## తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో తూర్పు పాకిస్థాన్ గవర్నర్ పర్యటన

ఢక్కా, జూన్ 3

తూర్పు పాకిస్థాన్‌లో వీచిన ఇటీవల తుఫానులో నొమ్మిది వేల మంది చనిపోయారని ఆ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ మోనెమ్‌ఖాన్ తెలిపారు.

తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించి వచ్చిన వీరు ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ, స్థానిక అధికార్లు యూనియన్ కౌన్సిళ్ళ నుండి అందిన వివరాలనుబట్టే మృతులసంఖ్య లెక్కకట్టబడినదని ఈ వివరాలు సరైనవనిఅన్నారు. కోస్తా దీవులలో అనుకున్నంత అధికంగా ప్రాణనష్టం కలుగలేదని పంటలకు ఆస్తిపాస్తులకేఎక్కువ నష్టం కలిగిందని అబ్దుల్ మోనెమ్ ఖాన్ తెలిపారు. ఈ దీవులకు ఆహార ధాన్యాలు ఇతర అవసర సామగ్రి నౌకలలో పంపబడుతున్నది.

తూర్పు పాకిస్థాన్ గవర్నర్ కోస్తా దీవులగు కుతిబ్దియా, మహేశ్‌ఖాలి, హతియా, సాందీప్, కోక్స్ బాజార్‌ల పర్యటించి వచ్చారు.

## విశ్వశాంతికే బ్రిటన్ సైనికబలం పెంపుదల

లండన్, జూన్ 3

బ్రిటన్ సైనికబలంఇదివరకెన్నడూ లేనంత యెక్కువగా యీనాడు పెంపుగాంచినదని విదేశీ ప్రెస్ అసోసియేషన్ 75 వ వార్షిక విందులో బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డు మాక్మిలన్ చెప్పారు.

ఇంకా ఇట్లా అన్నారు: "ఇతర దేశాలపై పెత్తనం చేయడానికి లేదా అతిగా పలుకుబడిని వినియోగించడానికి ఈ బలమును వినియోగించాలని మా అభిలాష. అనేక సామ్రాజ్యాలు విస్తరిల్లి పతనంకావడాన్ని చూచినది ప్రపంచం అయితే సాధారణంగా ఆ మార్పులకు కొంతకాలం పట్టినది. అవి నీతి, అలసినతల వంటివి కారణములయినవి అట్టి మార్పులకు. మరి మా దేశం ఇప్పుడు అట్టిస్థితిలోలేదు ఈనాడున్నంత సుసంపన్నంగా బ్రిటన్ ఇదివరకెన్నడూ లేదు. బ్రిటన్ సంపదను ఈనాడు ఇతర దేశాలు పంచుకొంటున్నట్లు ఇదివరకెన్నడూ పంచుకొనలేదు."

సబ్ కలెక్టరు, తహసీల్దారు, మౌనుమున్సిపల్ అధ్యక్షునితో కౌన్సిలర్స్ సమావేశము ఏర్పాటు చేయవలయునని కోరిరి. అది పురస్కరించుకొని మున్సిపల్ అధ్యక్షులు కౌన్సిలర్ల సమావేశము ఏర్పరచి, కూలంకషముగా పంచదార పంపిణీ విషయాన్ని చర్చించి ప్రతివార్డు కౌన్సిలర్లకు కోటా మొక్కరర్ ఏర్పాటుచేసి అట్టి లిస్టు సబ్ కలెక్టరుకు అందచేసిరి. కాని సబ్ కలెక్టరు లిస్టును నిరాకరించిరి.

దీనిపై వాస్తవ విషయాన్ని సబ్ కలెక్టరు సవివరముగా విశదీకరించినప్పటికీ తానుపట్టిన కుందేలుకు మూడే కాళ్లు అను పద్ధతిగా ఇటు ప్రజానీకానికి, అటు ప్రభుత్వానికి మధ్య నీరు సైంధవునిలాగా నిలబడ్డారు.

ఒకవైపు కూపన్ పద్ధతి కూడదని ఒకవంక సబ్ కలెక్టరు, మున్సిపల్ కౌన్సిలర్ పంపిన విధానాన్ని నిరాకరించటము? మరోవంక స్థానిక తహసీల్దారు పంచదార కూపను జారీ చేస్తారు.

ప్రభుత్వ అధికారులు చక్కెర పంపిణీ విషయములో ప్రజానీకానికి కూపను పద్ధతి తీసుకువచ్చి ప్రభుత్వ అధికారులకు తదితరులకు కూపను రాసి యివ్వటము జరుగుచున్నది.

కాని పేద ప్రజానీకం క్యూలో నిలబడి తీసుకోవలయునని చెప్పటము ఎంత సమంజసమో ప్రభుత్వమే గుర్తించాలి.

పంచదార పంపిణీ విషయములో స్థానిక అధికారుల జాప్యమువల్లనే ప్రజానీకానికి చక్కెర కంట్రోలుఅయినట్లు కలిగించుచున్నవారవుతున్నారు. ప్రతివారునికి నిల్లర కొట్లపై కూపను లేకుండా యిచ్చే ఏర్పాట్లుచేసి ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్స్ దుకాణాలపై ఎక్కువ గిరాకు అమ్ముకుండా తనకట్టుదిట్టాలుచేసిన ఎడల పంచదార ప్రజలకు క్రమబద్ధముగా సరాసరి అవకాశము ఉండునని ప్రజలు భావించుచున్నారు.

## కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి బోర్డు

బొంబాయిలో 32వ వార్షిక పరిశోధక వ్యవహారాల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 3

1963 జూన్ 11వ తేదీన బొంబాయిలో జైచెన్ పరోంపు కళాశాలలో జరిగే కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి బోర్డు తాలూకు 32వ వార్షిక పరిశోధన వ్యవహారాల సమావేశానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. కన్నమ్వార్ ప్రారంభోత్సవం జరుపుతారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో జలయంత్ర శాస్త్రం. విద్యుచ్ఛక్తి ఇంజనీరింగు శాస్త్ర రంగాలలో పరిశోధనకు సంబంధించిన వివిధసమస్యలపై చర్చలు జరుగుతాయి.

వివిధ రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు, పరిశోధన విశాఖ ఇంజనీర్లు, కేంద్ర ప్రభుత్వ ఇంజనీర్లు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, దేశంలోఉన్న ఇతర నిపుణులు ఈ సమావేశానికి హాజరవుతారు.

జలయంత్ర శాస్త్రం, నదీలోయ ప్రాజెక్టు నిర్మాణాలు, నిర్మాణ సామగ్రులు, పద్ధతులు వంటి వివిధ అంశాలతోసహా నీటిపారుదల, విద్యుచ్ఛక్తికి సంబంధించిన శాస్త్రంపై నిపుణులు వ్రాసిన సుమారు 48 వ్యాసాలపై ఈ సమావేశాలలో చర్చలు జరుపుతారు. ఇంతేకాక ఈ సమావేశంలో దేశంలో వివిధ కేంద్రాలలో ఇంతవరకు జరిగిన కృషికిని సమీక్షించివచ్చే సంవత్సరం నిర్వహించవలసిన పరిశోధన నిమిత్తం కార్యక్రమం రూపొందిస్తారు.

ఈ సమావేశాల అనంతరం రెండు రోజులపాటు పరిశీలన జరిపే నిమిత్తం సభ్యులు కాయినా ప్రాజెక్టును, పూనాలోని కేంద్రజల. విద్యుచ్ఛక్తి పరిశోధన కేంద్రాన్ని సందర్శిస్తారు-

## మెట్రిక్ టీచర్లకు 3 యేండ్ల కోర్సు

ప్రాథమిక విద్యావిషయక సదస్సు సూచన

హైదరాబాద్, జూన్ 3

బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో గత నెల 27 న ప్రారంభమైన నిర్బంధ ప్రాథమిక విద్యా పథకంపై తృతీయ జాతీయ సదస్సు మొన్నటితో ముగిసింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది ప్రతినిధులు యీ సదస్సులో పాల్గొన్నారు. మొదటి రెండు సదస్సులు ఢిల్లీ, పచ్‌మర్ఢీలందు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నప్రతినిధులు మూడువర్గాలు యేర్పడి నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం గురించి ఈ పథకం దృష్ట్యా నియమితులయ్యే ఉపాధ్యాయులకు నిర్దేశించే శిక్షణ కార్యక్రమం గురించి, ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి గ్రూప్ చర్చలు జరిపారు. సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు దేశవ్యాప్తంగా అమలుకు తీసుకోబడ్డ నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం దేశవ్యాప్తంగా దృష్ట్యా వివిధరాష్ట్రాల్లో జరిగిన కృషి ఫలితాలను పరిశీలించిన మీదట నిర్ణీత గడువులోపలి పథకానికి సంబంధించిన ఎన్‌రోల్ మెంటు లక్ష్యాలను సాధించడం కష్టమన్న అభిప్రాయాన్నివ్యక్తంచేశారు. విద్యా సంస్థలలో బి.ఇడి.కి వెళ్ళే యీడుగల పిల్లలను విధిగాచేర్పాలన్న నిర్ణయాన్ని సదస్సు సభ్యులు తీసుకొన్నట్లు తెలుస్తున్నది. పాఠశాలల్లో ప్రవేశపెట్టతలచిన షిఫ్ పద్ధతిని 1, 2 తరగతులకు పరిమితం చేయాలని ప్రస్తుత పరిస్థితుల్లో మిగతా తరగతులకు దానిని వర్తింపచేయరాదన్న అభిప్రాయాన్ని సదస్సు సభ్యులు వ్యక్తంచేసినట్లు తెలియవచ్చినది. మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులకు 3యేండ్ల ట్రైనింగ్ కోర్సుయేర్పాటు చేయాలని ఉపాధ్యాయ వృత్తిప్రమాణాలను మొదలైన వాటిని పరిరక్షించుటకై టీచర్ల ట్రైనింగ్(కాలేజీలు) స్కూళ్ళలో యం.ఇడి.పరీక్షలో కృతార్థులైన అధ్యాపకులను నియమించాలని సెమినార్ సభ్యులు సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ షాప్ఎంప్లాయీస్ సమాఖ్యఎన్నికలు

హైదరాబాద్, జూన్ 3

ఆంధ్ర ప్రదేశ్‌లోని దుకాణాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమాఖ్య సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. ఈ సంవత్సరానికి ఈక్రింది వారు ఆయా పదవులకు ఎన్నికైనారు:

శ్రీయుతులు కె. కిషోర్ దత్త (అధ్యక్షుడు); అరుసమ్ కొమరయ్య, వి. రామకృష్ణయ్య, బి. మహేందర్ శాస్త్రి (ఉపాధ్యక్షులు); పి. వాసుదేవ్ (ప్రధాన కార్యదర్శి); డి. వెంకటేశం, వై. నాథముని, పీరబ్రహ్మం (కార్యదర్శులు); టి. పద్మాచారి (కోశాధికారి); కె. సోమరయ్య, డి. ఎల్లారావు, కె. రాంచందర్ (ఆర్గనైజింగ్ కార్యదర్శులు).


హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం
సికింద్రాబాద్ డివిజన్

## ప్రకటన

నెం. 438/G — 1-6-1963

విషయం: అంబర్‌పేట, తుకారాం గేటువద్ద రద్దుచేయబడిన రాయపర్తి గృహనిర్మాణం పథకంక్రింద నిర్మించబడిన 27 డబుల్ రూం టెన్మెంట్స్ కేటాయింపు.

పేరాయ కొనుగోలు పద్ధతిన (మున్సిపల్ పెట్టర్) అంబర్‌పేట, తుకారాంగేటువద్ద నిర్మించబడిన రెండు గదుల గృహము క్వార్టరు కొనుటకు సికింద్రాబాద్ నివాసులగు డి 20-6-1963 లోపు దరఖాస్తులు పంపవలెను. నిర్ణీత దరఖాస్తు ఫారములను ప్రతిదానికి రు. 1/- చెల్లించి కార్యాలయం నుండి పొందవచ్చును.

సికింద్రాబాద్ పౌరులకు రెండు గదుల గృహములు 20 కేటాయించబడును. నిర్ణీత దరఖాస్తు ఫారంవెంట కార్యాలయమునుండి పొందే కేటాయింపు నిబంధనలు, షరతులనుబట్టి కేటాయింపు జరుగును. పౌరేతర క్లాకులసంఖ్య అనుచవాలఖరీదు అభిలేఖ వసతి దిగువ చూపబడినది:-

వివరములు:- ఆర్. సి. సి. రూఫింగ్‌తో మట్టి, ఇటుకతోగల రెండు గదుల గృహములు.

| పథకం | పథకంలో మొత్తం నివాసగృహాలు | అందుబాటులోనున్న నివాసగృహాలు | దరఖాస్తుపెట్టిన వారి సంఖ్య | కేటాయింపుకై డిపాజిట్ | 4వ కాలం వడ్డీతో వెనుకకు చెల్లించవలసిన నెలసరి వాయిదాలు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| తుకారాంగేటు బాలాగూడ. | 20 | 10,000/- | 150/- | 2,000 | వివరములు ఆఫీసులో లభించును. |

పైన 3వ కాలంలో చూపబడిన ఖరీదు మరియు అంకెలు తాత్కాలికమైనవే అసలైన ఖరీదు, చెల్లించవలసిన వాయిదాలు కేటాయింపు సమయంలో తెలియచేయబడును.

పైన 4వ కాలంలో పేర్కొనబడిన రు. 150/- కోరబడిన డిపాజిట్ పైకంద్వారా దరఖాస్తులు జతపరుచవలెను.

దరఖాస్తులు ఫారములలో పైన కోరబడిన వివరములు మరియు నిబంధనలలోని షరతులను పూర్తిచేయని యెడల దరఖాస్తులు నిరాకరించబడును.

(సం) ఎమ్. ధర్మరాజ్ మాథూర్
అడిషనల్ కమిషనర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్ డివిజన్



10 వ వారం:
లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:
లవకుశ
సంపూర్ణ కలర్ చిత్రం.
బసంత్-హైద్రాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-45.
నటరాజ్-సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-45.
—ఛమ్రియా రిలీజ్.

16 వ సంయుక్త వారం
పుష్ప పిక్చర్స్ వారి:
తాజ్ మహల్
(ఈస్టమన్ కలర్)
ప్రభాత్-హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
అలంకార్-సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-30.
మరియు స్టేట్—బొరంగాబాద్
—విజయ రిలీజ్.

నేడు సా॥ 2—30 గం. ప్రత్యేక మ్యాట్నీ ఆట
జూన్ 4 తేదీనుండి 6 తేదీ వరకు
మాబాబు
తా: ఏ. నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, హనీఇరాని.
నటరాజ్- సికింద్రాబాద్

8 వ మహత్తర సంయుక్త వారము!
వాల్టా ప్రొడక్షన్స్:
పరువుప్రతిష్ఠ
తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కన్నాంబ.
సాగర్ హైద్రాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు లక్ష్మి- వరంగల్
ప్యారడైజ్ సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30.
ప్రభాత్- ఖమ్మంమెట్టు
—వాణి రిలీజ్.

విశోదప్రపంచాన్ని విశేషంగా ఆకర్షిస్తున్న వినూతన చిత్రం
అన్నపూర్ణా వారి....
చదువుకున్న అమ్మాయిలు
నవ్వుతూ
దీపక్ - హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30.

# సమ్మె విరమించాలని మార్మగోవా రేవు కార్మికుల సంఘం నిర్ణయం

పాణజీమ్, జూన్ 3

పదకొండు రోజులుగా కొనసాగుతున్న సమ్మెను తక్షణమే విరమించుకోవాలని మార్మగోవా రేవు, డాక్, ట్రాన్స్‌పోర్టు కార్మికుల సంఘం నేడు నిర్ణయించుకుంది.

గోవా, డామన్, దయ్యూ ప్రభుత్వపు ప్రధాన కార్యదర్శి ఫ్రీఫెర్నాండస్ నేటి ఉదయము ఇక్కడొక పత్రికా విలేఖరుల గోష్ఠిలో పైవిషయం ప్రకటించారు.

దాదాపు పదిగంటలపాటు కొనసాగిన చర్చలఅనంతరం మార్మగోవా రేవు ఆ కార్మికుల సంఘం ప్రభుత్వముతో కుదుర్చుకొన్నఒక ఒప్పందంపై సంతకం చేసింది.

ఈ సంప్రదింపులలో పాల్గొనేందుకుగాను అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వాత్సన ప్రత్యేకంగా గోవాకు వచ్చారని ఫెర్నాండస్ తెలిపారు.

మార్మగోవారేవుకార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పిరేరియా, కార్యదర్శితోసహా అరెస్టు అయిన 204 మంది విడుదల చేయబడుతారని ఫెర్నాండస్ అన్నారు.

అయితే. హింసాత్మకమైనవిద్రోహ చర్యలకు దిగిన 15 మందిని న్యాయస్థానంలో విచారింపబడుతారనిఆయన తెలిపారు-

సమ్మె కాలానికి వేతనాలిచ్చే విషయాన్ని ప్రధాన కార్యదర్శి పరిస్తాస్తూ, భారత రక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వము అట్టి సమ్మెను 'చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించి నందున కార్మికులకు ఎట్టి వేతనాలు ఇవ్వబడవని స్పష్టం చేశారు. అయితే సమ్మె ప్రారంభానికి పూర్వపు కాలానికి వేతనాలు ఇచ్చే విషయము సంప్రదింపుల ద్వారా నిర్ణయింపబడుతుందని అన్నారు.

## కొత్త జెట్ విమానాల "30 సంవత్సరాల" పరీక్ష

లండన్, జూన్ 3

విమానముల గట్టి తనమును నిగ్గుతేల్చడానికి ఉపయోగపడే వాటర్ టాంక్ పరిశీలనలు దిహావిలెండ్ 125 విమానాలకు జరిగినవి.

30 సంవత్సరాలు 20,000 యానములలో కలిగే శ్రమను ఈ విమానానికి ఈ పరీక్షలలో కలిగించినారు. రోజూ రెండేసిసార్లు చొప్పున కనీసం 15 పార్లు యానంచేయటానికి వీలుగా యీ విమానమును రూపొందించినారు.

మొదటిపరీక్షలో చెక్కుచెదరలేదు- రెట్టింపుశ్రమ పరీక్ష జరిపినారు. హాట్ ఫీల్డులోని ఈతరాలనులో 1962 నవంబరునుంచీ జరిగినది ఈ పరీక్ష.

## కార్పొరేషన్ ఆదాయంలో రూ॥ 889 లు తరుగు

దుకాణాల తొలగింపు చర్యల ఫలితం

హైద్రాబాద్, జూన్ 3

నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు యిటీవల కొన్నిబజార్లను తొలగించుటవల్ల వాటిద్వారా కార్పొరేషన్‌కు అద్దెలు, లైసెన్సు రుసుముల రూపంలో వచ్చే ఆదాయంలో రూపాయలు 889 ల మొత్తం తగ్గినట్లుతెలుస్తున్నది. జంటనగరాల మున్సిపల్ అధీన ప్రాంతాలలోని రోడ్ల కాలిబాటలను ఆక్రమించుకొని వాటిపై యేర్పాటు చేసుకున్న దుకాణాలను కార్పొరేషన్ అధికారులు యిటీవల తొలగించడం జరిగింది. వీటిలో ది. హైద్రాబాదు నగరములోని 270 దుకాణాలు సికింద్రాబాదులో 21 దుకాణాలు చేరివున్నవి.

ఈ తొలగింపు చర్యలద్వారా దుకాణదార్లు దుకాణాల తొలగింపు చర్యలు నిలువుదలచేయుమనికోరుతూ హైకోర్టులో దాఖల్ చేసుకొన్న పిటీషన్లపై హైకోర్టు 22 స్టే వుత్తర్వులను జారీచేసింది. ఈ వివాదములో హైకోర్టుయిచ్చే తీర్పుకు తీదురుచూడబడుచున్నది.

## పంజాబ్‌లో రేషన్ కార్డులపై చక్కెర

పఠాన్‌కోట్, జూన్ 3

పంజాబ్‌లోనిమున్సిపల్ పట్టణాలలో వచ్చేవారం నుండి పంచదార రేషన్ కార్డులపై పంచబడుతుంది.

రాష్ట్రంలో ఏర్పడిన పంచదార కొరతదృష్ట్యా ఈ ఏర్పాటు చేయడం తప్పనిసరి ఐనదని పంజాబ్ ముఖ్యమంత్రి పండిట్ మోహన్‌లాల్ తెలిపారు. ఒక్కొక్క కుటుంబానికి అందలి సభ్యులనుబట్టి పంచదార ఇవ్వబడుతుంది.

## చరిత్రకందని వస్త్రాలు

కీల్ (డాడ్), జూన్ 3

మగ్గాలులేని కాలంలో అనగా చరిత్రకందని కాలంలోని వస్త్రాల పరిశోధనలో డాక్టర్ కార్ల స్కాల్ బే పేరు చిరస్మరణీయమైనది. ప్రపంచంలో ఈ శాస్త్రంలోని ఏకైక నిపుణుడీయనే. వేలాది సంవత్సరాల క్రితం వస్త్రాలు ఎలా వుండేవో, ఆయనే తను స్వయంగా తయారు చేసిన మగ్గాలపై నేసి ప్రత్యక్షంగా నిరూపించాడు పాతరాతి యుగం కొత్త రాతి యుగంలోని దుస్తుల విషయంలో గూడా ఆయన ఎన్నో పరిశోధనలుచేసి నాటి వివరాల్ని బుజువు చేశారు. ఆరువేల సంవత్సరాల క్రితంనుండి చరిత్రకందిన కాలం వరకూ మానవులు ఉపయోగించిన వివిధ వస్త్రాలు ఆయన ఇంటిలోని చిత్ర వస్తు ప్రదర్శనశాలలో వున్నాయి. ఈ శాస్త్రంలో అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన ఈయన వయస్సు డెబ్బైఒక్క సంవత్సరం. ఇప్పటికీ గంటల తరబడి ఓర్పుతో కూర్చుని ఆయన నాటి కాలపు నమూనాలను తయారు చేస్తారు.

## భూమికి వేడిమినిచ్చే ధార్మికీకరణ

మాస్కో, జూన్ 3

భూగర్భంలో వేడిమికి ప్రధాన కారణం రేడియో ధార్మిక మూల ద్రవ్యాలు విశీర్ణం కావడమేనని సోవియట్ భూపదార్థ విజ్ఞానవేత్త వకీనాల్యుబిమోవా అభిప్రాయపడుతున్నారు. భూమి వేడిమికి కారణం చాలవరకు రేడియో ధర్మిటీ అని కీ. శే. వ్లాడిమిర్ వెర్నాడ్‌స్కీ ప్రకటించిన అభిప్రాయాన్ని ఈమె తన పరిశోధనలద్వారా ధ్రువీకరించారు.

అయితే యీ వేడిమి ఉత్పాదన క్రమంగా తగ్గుతూంది. భూమి పుట్టిన తొలి రోజులలో దాని వేడిమి యీనాటికంటె అయిదు రెట్లు ఎక్కువగా వుండేది.

అయితే భూగర్భపు మధ్యభాగం చల్లబడడం మొదలుకావడానికి ఇంకా వెయ్యికోట్ల సంవత్సరాలు పడుతుంది కాబట్టి యిప్పుడు ఆ విషయమై బెంగ పడనవసరంలేదు.

కొండలన్నిటిలోనూ మూల ద్రవ్యాలయిన ఉరేనియమ్ థోరియమ్, థోరియమ్, ఒక గ్రామంలో పదిలక్షల వంతు భాగాలుగా వుంటాయి. అవి విశీర్ణం కావడం మూలముగా విడుదలయే శక్తి భూమిలో జరిగే ప్రక్రియలకు కారణమవుతూంది.

అయితే భూమి వేడిమికి మూల కారణాల గూర్చి యీ సిద్ధాంతమే కాక యితర సిద్ధాంతాలు కూడా వున్నాయి. కాని యీ సిద్ధాంతాలేవీ నిరూపితం కాలేదని సోవియట్ పరిశోధనవల్ల వెల్లడవుతూంది.

మానవుడు భూగర్భంలోని వేడిమిని వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు కాబట్టి యీ వేడిమికి గల మూలాధారాల గురించి తెలుసుకోవడం చాల ముఖ్యమని ల్యుబిమోవా అభిప్రాయ పడుతున్నారు.

# ఇంగ్లీషును అధికార భాషగా కొనసాగించాలని ఉద్యమం

## మద్రాస్ రాష్ట్రంలో మూడు నెలలపాటు కొనసాగించడానికి నిర్ణయం

మద్రాసు, జూన్ 3

ఇంగ్లీషును దేశ అధికార భాషగా కాల నిర్ణయం లేకుండా ఉంచాలని మద్రాస్‌లో విద్యా మరియు ఆందోళన ఉద్యమాన్ని నడుపుటకై యూనియన్ లాంగ్వేజిక్ వెల్ఫేర్ నిన్న రాజకీయవాదులు ఘరియు విద్యావేత్తల సమావేశాన్ని జరిపింది.

జూన్ 8,9 తేదీలలో జరిగే డి. ఎం. కె. జనరల్ కౌన్సిల్ సమావేశంలో వెల్లడింపబడే అభిప్రాయాల పరిశీలించి తగు కార్యాచరణను ప్రారంభించడానికి ప్రాతినిధ్య మహాసభను జరుపాలని ఈ నిమిత్తమై స్వతంత్ర పార్టీ నాయకుడు సి. రాజగోపాలచారి డి. ఎం. కె. నాయకుడు అన్నాదురైతో కూడుకున్న పదిమంది సభ్యుల ఉప కమిటీ ఏర్పరచబడింది.

నిన్న జరిగిన రాజకీయవాదులు విద్యావేత్తల సమావేశానికి పత్రికల వారు అనుమతించబడలేదు. సమావేశానంతరం రాజగోపాలచారి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ విద్యా మరియు ఆందోళన కార్యక్రమం మూడు నెలలపాటు నిర్వహింపబడుతుందని హిందీ వ్యతిరేకులంతా ఈ ఉద్యమంలో పాల్గొనవచ్చునని చెప్పారు.

## శ్రీనివాస కాలేజి ఆఫ్ కాంపిటీషన్సు ప్రారంభోత్సవం

డా॥ బూర్గుల ప్రశంస

హైద్రాబాదు, జూన్ 3

శ్రీనివాస కాలేజి ఆఫ్ కాంపిటీషన్సు పేరున బహుజనత్యసాధక విద్యా సంస్థ ఒకటి నిన్న సాయంత్రం సలాంఖనముగా మాజీ గవర్నరు ప్రముఖ విద్యావేత్త డా॥ బూర్గుల రామకృష్ణరావుచే ప్రారంభించబడింది. బడీచావుడీలో నూతన భవనంలో ఏర్పాటు చేయబడిన ఈ కాలేజి అనేక ప్రత్యేకతలు కలిగిన విశిష్ట సంస్థ అని డాక్టరు బూర్గుల ప్రశంసించారు.

ఐ. ఎ. ఎస్. పరీక్షల్లో ఆంధ్రులు చాలా తక్కువమంది నెగ్గడాన్ని డా॥ రామకృష్ణరావు ప్రస్తావించారు. యీ కాలేజి ఆఫ్ కాంపిటీషన్సులో ఐ. ఎ. ఎస్. కు కూడా ప్రత్యేకశిక్షణ ఇవ్వబడుండడాన్ని ఆయన అభినందించారు. కాలేజీ అధ్యాపక బృందము రాష్ట్రీయువకులను అఖిల భారత పోటీపరీక్షలకు మంచి పునాదులతో తయారు చేయగలరని ఆయన ఆశించారు. మన దేశములో ఆర్థిక ప్రణాళికలు విస్తరిస్తున్న యీ సమయములో సాంకేతిక విద్యను నిపుణంగా బోధించవలసిన ఆవశ్యకత నాయన పేర్కొన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా తాను వెలిగించిన జ్యోతి శాశ్వతంగా వెలగాలని ఆయన ఆశీర్వదించారు.

అఖిల భారత పోటీ పరీక్షలకు నిపుణమైన శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశిస్తూ బహుజనత్యసాధక విద్యాసంస్థగా రూపొందిన సంస్థ దేశం మొత్తం మీద ఇదే తొలిది అని చెప్పబడుతున్నది.

రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎ. వై. నరసింహారావు స్వాగత ఉపన్యాస మిచ్చారు. శ్రీ ఆదిరాజ వెంకటేశ్వరరావు రిజిస్ట్రార్ నివేదిక సమర్పించారు. కుమారి శేషమ్మ ధన్యవాదాలర్పించింది. కుమారి ప్రేమావతి ప్రార్థనతో ప్రారంభమైన సమావేశం శ్రీ సత్యప్రియ సంగీత కచేరీతో ముగిసింది.

## వస్త్రోత్పత్తిలో జర్మనీకి తృతీయ స్థానం

హాంబర్గు (డాడ్), జూన్ 3

వస్త్రపంచంలో అధిక వస్త్రోత్పత్తి చేసే దేశాల్లో జర్మనీ తృతీయ స్థానాన్ని పొందింది. అమెరికా ప్రథమ స్థానాన్ని, జపాన్ ద్వితీయ స్థానాన్ని వహించాయి. రసాయనిక సంయోగంతోనూ, వివిధ కృత్రిమ రీతుల్లోనూ తయారయ్యే వస్త్రాల్ని, రకరకాలైన మేలురకం వస్త్రాల్ని తయారు చేయటంలో అంతర్జాతీయంగా జర్మనీ ముందడుగు వేసింది.

## నగర స్వర్ణకారుల నిరాహార దీక్ష

ప్రభుత్వ వైఖరికి నిరసనగా

యీ నెల 5న నిర్వహించుటకు నిర్ణయం

హైద్రాబాదు, జూన్ 3

బంగారంపై కంట్రోలు విధింపువల్ల నిరుద్యోగులైన స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ వృత్తులుచూపి తోడ్పడ్డ విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి జరుగుతున్న జాప్యంపట్ల నిరసన సూచకంగా యీ నెల 5 వ తేదీ ఉదయం 6 గంటలనుంచి 24 గంటల పాటు స్వర్ణకారుల కుటుంబాల నిరాహార దీక్ష నిర్వహించుటకు నగర స్వర్ణకార్మికుల సంస్థ కార్యవర్గం నిశ్చయించినట్లు సంఘ అధ్యక్షులు శ్రీ యం. గోవిందాచారి తెలుపుతున్నారు. ఈ ఉపవాసదీక్ష చార్మినార్ ప్రాంతంలోని శివాలయంలో జరుగుతుందన్నారు.

నిరుద్యోగమునకు గురిఅయిన ప్రతి స్వర్ణకారుని కుటుంబానికి రూ. 2 వేలు నగదు సహాయంచేస్తూ స్వర్ణకారులందరికి ప్రత్యామ్నాయ ఉపాధిచూపించవలసిందని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 35 లక్షలమందినుండి 393 కోట్ల విరాళం

## గతఫిబ్రవరి మాసాంతంవరకు ప్రావిడెంట్ ఫండ్ పథకం ప్రగతి వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 3

గత మార్చి 31 నుంచి నిష్కనులు మొదలైనపరిశ్రమకు, గతఏప్రిల్ 30 నుంచిలాండ్రీ, లాండ్రీసర్వీసులు, బట్టల్ బ్రష్షులు, ప్లాస్టిక్, ప్లాస్టిక్ వస్తువులు, స్టేషనరీ వస్తువులు మొదలైన వాటి పరిశ్రమలకు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్సుపథకం అనువర్తింపచేయబడింది. గత ఫిబ్రవరి అంతానికి ఈ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్సు పథకం 35, 20, 501 మంది చందాదారులు గల 22, 274 సంస్థలకు అనువర్తించబడింది. ఈ సంస్థలలో మొత్తం 42, 36, 922 మంది ఉద్యోగులు వున్నారు.

వేర్వేరు సంస్థలు, ఫ్యాక్టరీలనుంచి 1963 జనవరి నుంచి ఫిబ్రవరిలోగా మొత్తం రూ. 11.66 కోట్లు లభించింది ఇంతేగాక పాత పద్దుల క్రింద రూ. 0.40 కోట్లు విలువచేసే మొత్తం సెక్యూరిటీలుగా పొందబడినాయి. 1963 జనవరి నుంచి ఫిబ్రవరిలోగా రూ. 8.69 కోట్లు సెక్యూరిటీల కింద వెచ్చించబడింది. 1952 సంవత్సరపు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్స్ చట్టం క్రమంగా ఎక్కువ పరిశ్రమలకు అనువర్తింపజేయబడుతున్నది. 1962 మార్చి అంతానికి 61 పరిశ్రమలకు యిది వర్తిస్తున్నది. 1963 ఏప్రిల్‌కు ఈ పరిశ్రమల సంఖ్య 76 వరకు పెరిగింది.

ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యూయిటీ, లేదా పింఛను పథకం అమలులోవున్న సంస్థల ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్స్ పథకం దానికి అనువర్తించకుండా అది మినహాయించబడటానికి దరఖాస్తు పెట్టుకోవచ్చును. అయితే దాని స్వంత పథకం కింద సమకూడే సౌకర్యాలు ఈ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్సుపథకంకింద కలిగేవాటికి కనీసం సమానముగా వుండాలి.

1963 ఫిబ్రవరి అంతవరకు రూ. 393.64 కోట్లు విరాళాల కింద సేకరించబడింది. దీనిలో నుంచి రూ. 117.46 కోట్లు సంస్థల నుంచి వెళ్ళిపోతున్న సభ్యులకు ముదరా యివ్వబడింది. 1963 ఫిబ్రవరి అంతానికి సెక్యూరిటీల కింద ప్రావిడెంటు ఫండు నిల్వలు రు. 2960.85 కోట్లు వెచ్చించబడింది. 1963 ఫిబ్రవరి అంతానికి మొత్తం దీనిలో 35.21 లక్షల మంది చందాదారులు వున్నారు.

## రు. 10 వేల విలువగల వస్త్రాలు-ఔషధాలు

న్యూఢిల్లీ, జూన్ 3

ఢాక్కాలోని తూర్పుపాకిస్తాన్ రెడ్ క్రాస్ సొసయిటీకి రు. 10వేల విలువ చేసే వస్త్రాలను, ఔషధాలను భారత రెడ్ క్రాస్ సంస్థ పంపినది.

త్రివుర్రాలో తుఫాను తాకిడికి గురి అయిన వారికి గూడా భారత రెడ్ క్రాస్ సంస్థ తగుసహాయాన్ని పంపింది.

## మాస్కోబాన్ పర్యటన

మాస్కో, జూన్ 3

మాస్కోబాన్‌కు వెళ్ళవలసినదిగా తన సహచరులు అభిలషిస్తే, ఆ రాజధానులకు తాను వెళ్తానని శ్రీకృష్ణమాచారి అన్నారు.

విమానాశ్రయంలో కృష్ణమాచారి పార్లమెంటు సభ్యులు, ఉన్నతాధికారులు, బ్రిటన్ హైకమీషనరు ప్రభృతులు టి. టి. కె కు స్వాగతము చెప్పారు.

## అమెరికాపై శాస్త్రజ్ఞుల మోజుకు 3 హేతువులు

ప్రొ॥ హుమాయూన్ కబీర్ ప్రస్తావన: స్వదేశ ప్రయాణం

లండన్, జూన్ 3

భారత సాంస్కృతిక వ్యవహారాలు శాస్త్రీయ పరిశోధనలశాఖ మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ రెండు వారాల బ్రిటన్ మకాం ఆనంతరము నేడు ఢిల్లీకి బైలుదేరి వెళ్ళారు.

ఆయన విమానాశ్రయములో మాట్లాడుతూ అమెరికాలో పనిచేయడానికి వెళ్ళే భారతీయ శాస్త్రజ్ఞుల మూలముగా ఇండియాచాలానష్టపడుతున్నదన్నారు. శాస్త్రజ్ఞులు అమెరికా అంటే ఆకర్షింపబడడానికి మూడు హేతువులున్నాయి. ఒకటి - ఉన్నత జీవిత ప్రమాణం, సౌకర్యాలు; రెండు ఉన్నతస్థాయికృషికి సౌకర్యాలు-3వ చివేతనం అని ప్రొ॥ కబీరు అన్నారు. అన్నిటికన్న మూడోకారణమే శాస్త్రజ్ఞులపై ఎక్కువ పని చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

భారతదేశం ఎదుర్కొంటున్న ఈ శాస్త్రజ్ఞుల సమస్యను ప్రొ॥ కబీరు బ్రిటిష్ శాస్త్రీయ వ్యవహారాల మంత్రితో కూడా చర్చించారు.

## అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో పరిశోధనలు

ఈ సంవత్సరాంతంలో అంతర్జాతీయ ప్రొటెస్ట్ వ్యవస్థ, బ్రాడ్ హారన్స్‌లో కొత్తగా సేకరించిన భవనానికి మార్చబడుతుంది. అంతర్జాతీయ, న్యాయశాస్త్రాభివృద్ధికిగాను ఈ వ్యవస్థను సంతామ్మిది వందల పౌండ్ల ఒకటి తో డాక్టర్ హాన్స్ కెల్లర్ స్థాపించారు. ఈయన మ్యూనిచ్ నగర పాలకసంఘ సభ్యుడు. అంతేగాదు, వ్యావసాయిక, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాల్లో పేరు ప్రఖ్యాతులు పొందిన ప్రసిద్ధవేత్త. విరాటరూపమయాన్ని అంతర్జాతీయ న్యాయశాస్త్రాభివృద్ధికి పరిశోధనలకై వినియోగిస్తుంటారు. కొన్ని దశాబ్దాలుగా అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని ప్రపంచ అంతగా పట్టించుకోకపోవటం అటు చట్టాన్నే వ్యతిరేకిస్తున్నదని ఆయన వాదన. అందుకే ఆయన ప్రముఖ జడ్జి విజ్ఞానశాస్త్రవేత్త కీ. శే. హ్యుగో గ్రోటిస్ అనుకు జాడల్లో ఈ వ్యవస్థను నెలకొల్పారు. నాటి నుండి నేటివరకూ నేల నాలుగు చెరగులనుండి ఎందరో ప్రముఖ వ్యక్తులు, వక్తలు, విజ్ఞానశాస్త్ర, రాజకీయ, న్యాయశాస్త్ర వేత్తలు, అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో నిపుణులు ఈ వ్యవస్థలో సభ్యులయ్యారు.

మిత్రదేశాలు శత్రుదేశాలని, చిన్నవి పెద్దవని అభిప్రాయ భేదాలు గల దేశాలనే భేదభావం లేకుండా, ప్రపంచంలోని అన్ని దేశాలకు సమానప్రాతినిధ్యంగల వ్యవస్థ ఈ ప్రపంచంలో ఇదొక్కటేనని చెప్పాలి. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి గూడా ఒక అడుగు వెనుకేవున్నదని చెప్పాలి. మిస్టర్ ఆండ్రూహాల్ యు. ఎస్. ఏ. అంతర్జాతీయ ఖగోళ సంస్థ అధ్యక్షుడు మాస్కో విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ యూజిన్ కొరోవిన్ సోవియట్ రష్యా, డాక్టర్ చికాల్ ఫుజిస్వా జపాన్, డాక్టర్ ఖాజియన్ అహ్మద్ పాకిస్తాన్, పంజాబ్ విశ్వవిద్యాలయపు డేన్ ఇండియా, లైబ్రాన్ విశ్వవిద్యాలయానికిచెందిన డాక్టర్ గోరోజ్ కుసేజ్, డాక్టర్ జూలియో గుజ్ మన్ చిలీ, డాక్టర్ ఫ్రెడిరిక్ వాన్ రచాప్ జర్మనీ ప్రఖ్యాత నోబుల్ బహుమాన పరిగ్రహీత బెట్రాండ్ రసెల్ బ్రిటన్ మొదలగు అంతర్జాతీయ ఖ్యాతి గడించిన వేత్తలు ఈ వ్యవస్థ అధ్యక్ష స్థానాల్ని అలంకరించారు.

గౌరవ సెక్రెటరీ జనరల్ అయిన డాక్టర్ కెల్లర్ ఇటీవలే తన స్వంత నిధుల నుండి మ్యూనిచ్ నగర సరిహద్దులలోవున్న ఎడవ శతాబ్ది కాలం నాటి రాజ ప్రాసాదాన్ని సేకరించారు. కోటవలెవుండే ఈ విశాల ప్రాసాదానికి ఈ వేసవిలో గ్రోటిస్ వ్యవస్థ తరలించబడుతుంది. ఈ ప్రాసాదానికి గ్రోటి మహల్ అని నామకరణం చేశారు. ఈ సందర్భంలో తొలిసారిగా దేశదేశాల న్యాయశాస్త్ర విద్యార్థులను న్యాయశాస్త్రంలోని ప్రత్యేక విభాగాలను అభ్యసించటానికి సౌకర్యాలు కల్గించబడుతున్నాయి.

గ్రోటి మహల్ ఆవిష్కరణోత్సవ సందర్భంగా, ఆ భవనంలోని ప్రత్యేక నాటకశాలలో హ్యుగో గ్రోటిస్ రచించిన క్రిస్టియన్ పేషన్స్ నాటకాన్ని ప్రదర్శించుతారు. డాక్టర్ కెల్లర్ ఈనాటకాన్ని అనువదించారు. అంతర్జాతీయ న్యాయశాస్త్రాభివృద్ధికి, గ్రోటిస్ వ్యవస్థ ద్వారా అమోఘ సేవ చేస్తున్న డాక్టర్ కెల్లర్ ప్రశంసనీయుడు. ప్రపంచంలోని ప్రముఖ వ్యక్తులందర్ని ఒక్కచోటచేర్చి, విశ్వమానవ కల్యాణానికి పాటుపడుతున్న గ్రోటిస్ వ్యవస్థ ధన్యమైంది. ఈవ్యవస్థకు ఇతరదేశాలు ముఖ్యంగా దేశాలలో వేయిమంది సభ్యులున్నారు.

(యు. పి. యస్.)

## శ్రీ చ్యవన్ ఢిల్లీ ప్రయాణం

గాంగ్‌టక్, జూన్ 3

భారత రక్షణ మంత్రి శ్రీ వై. చ్యవన్ నేటి ఉదయము గాంగ్‌టక్ నుండి బైలుదేరి బాగ్‌డోగ్రా కు వెళ్ళారు. అక్కడనుండి ఆయన ఢిల్లీ వెళ్లుతారు.

టిబెట్ సరిహద్దుల్లో ఉన్న సిక్కిం అగ్రస్థావరాల్లో శ్రీ చ్యవన్ రెండు దినాలు పర్యటించారు. ఆయన సైనికుల్ని కలుసుకున్నారు.

## వాణిజ్య వార్తావారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు ఫోన్ నెం. 41412 (42262)

హైదరాబాద్, జూన్ 3

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో (గాములు)

| | |
|---|---|
| పాలకులు బియ్యం | 53-00 56-00 |
| గుజ్జులు | 57-00 59-00 |
| నెం 19 నెంబర్లు | 50-00 58-00 |
| దొడ్డు బియ్యం | 47-00 51-00 |
| బసంగి | 50-00 52-00 |
| నానకరాంలు | 54-00 58-00 |
| బంగారు తీగెలు | 64-00 66-00 |
| గొట్టె బియ్యం | 44-00 48-00 |
| 24 నెంబర్లు | 60-00 68-00 |
| ఎస్. కె. కె. బియ్యం | 60-00 67-00 |
| కొత్తసాంబర్లు | 64-00 71-00 |
| పాత సాంబర్లు | 66-00 78-00 |
| కుసుమ బియ్యం | 59-00 61-00 |
| చృతొన్నలు | 33-00 35-00 |
| చెట్టిజొన్నలు | 29-00 35-00 |
| తెల్లజొన్నలు | 42-00 48-00 |
| వసుపు | 145-00 146-00 |
| కందులుపెద్దవి | 61-00 67-00 |
| కందులుచిన్నవి | 59-00 61-50 |
| మినుములు | 70-00 75-00 |
| సెనగలు | 46-00 46-50 |
| పెసలు | 43-00 47-00 |

## దోమలు, ఈగల బాధ నివారణ చర్యలు

కార్పొరేషన్‌చే 1.06 లక్షల మంజూరుకు తలంపు

హైద్రాబాదు, జూన్ 3

నగరంలో దోమల బాధ, ఈగల బాధ తప్పించే నిమిత్తము తీసుకొనే చర్యలకుగాను ఈ యేడాది 1.06 లక్షల వ్యయాన్ని మంజూరుచేయడానికి హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం సిఫార్సు చేసింది.

నగరములోని నదీ మధ్యంలోను కాలువల మధ్యంలోను వ్యవసాయం చేయడాన్ని నిరోధించే చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించబడింది.

నగరంలో డెయినేజి కనెక్షనులు ఇచ్చి పారిశుద్ధ్య పనికార్యాల్ని పెంచే నిమిత్తం ప్రభుత్వము నుండి కోటి రూపాయలు వడ్డీలేని ఋణంయిప్పించాల్సిందిగా అభ్యర్థించాలని కార్పొరేషన్‌కు స్థాయీసంఘం సూచించింది కూడా.

1963-64 సంవత్సరానికి యీ దిగువ సంస్థలకు కార్పొరేషను ధన సహాయం కల్పిస్తూ స్థాయీ సంఘము నిర్ణయించింది: సన్మతి నాట్యకళా మండలి రు. 200, సుల్తాన్ బజారులోని శ్రీకృష్ణమందిర్ రు. 300, పంచశీల నవయువక మండలి- రామకోటి రు. 200, హైద్రాబాదు కబడ్డీ అసోసియేషన్ రు. 500.

## ఇజ్రాయిల్‌కు బల్గేరియనుండి నష్ట పరిహారము

1955లో కూల్చబడిన విమానం విషయమై

జెరూసలెం, జూన్ 3

బల్గేరియా విమానశాఖ పైలట్ విమానాలు 1955లో ఎల్ ఆల్ కాన్‌స్టెలేషన్ విమానాన్ని కుట్రవేసి నందున చనిపోయినపోయినవారి కుటుంబాలకు నష్టపరిహారముగా 195వేల డాలర్లను ఇజ్రాయిల్ ప్రభుత్వానికి చెల్లించింది.

ఈవిమానాన్ని కూల్చినప్పుడు 58 మంది చనిపోయారు. వారిలో 22 మంది ఇజీవీలు. అసలు 25 లక్షల డాలర్ల నష్టపరిహారాన్ని ఇజ్రాయిల్ కోరిఉంది ఇప్పటి ఒప్పందం ప్రకారం ఆ ప్రమాదంలో నష్టపోయిన ప్రతి కుటుంబానికి 8286 డాలర్లు లభిస్తాయి.

## భారత ఆక్షేపణ పత్రానికి చైనా నిరాకరణ

పెకింగ్, జూన్ 3

ముగ్గురు చైనా సైనికులు భారత భూభాగంలోకి చొచ్చుకొని వచ్చారని మే 11న పంపిన భారత ప్రభుత్వ ఆక్షేపణ పత్రాన్ని చైనా విదేశాంగ శాఖ నిరాకరించింది.

[మొదటి పేజీ తరువాయి]

ఆరుపుకూ ఎస్టేట్ డిప్లిపాలూ లేకుండా. డా॥ రాధాకృష్ణ నల్లటి షేర్వాణి ధరించారు.

కెన్నెడీ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణను ఆహ్వానిస్తూ ఉభయ దేశాల స్నేహసంబంధాలనూ ప్రస్తావించారు. రాజకీయ వేత్తగా తాత్వికుడుగా డా॥ రాధాకృష్ణ విశిష్టతనాయన ఉగ్గడించారు. డా॥ రాధాకృష్ణ జవాబిస్తూ చైనా దండయాత్ర నెదుర్కొనడానికి అమెరికా అందజేస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచములో అనేక చోట్ల ప్రజాస్వామ్యం పునాదులు కదలాడి పోతున్న పరిస్థితుల్లో గట్టిగా నిలిచి ప్రజాస్వామ్యాన్ని సుదృఢ పరుచుకుంటూన్న భారత దేశానికి అమెరికాతోడుగా ఉండడాన్ని డా॥ రాధాకృష్ణ పేర్కొన్నారు.

స్వాగతాన తరువాత ప్రముఖ అతిథుల నివాస భవనం బేస్‌బాస్‌కు డాక్టరు రాధాకృష్ణవెళ్లారు. నేడే రాధాకృష్ణ-కెనెడీలు సమావేశమౌతున్నారు.

నేడు డా॥ రాధాకృష్ణ గౌరవార్థం అమెరికా స్టేట్ సెక్రెటరీ డీన్‌రస్క్ ఇచ్చిన విందుకు 80 మంది ప్రముఖులు హాజరైనారు. విదేశాంగశాఖ భవనములోని బెంజమిన్ ఫ్రాంక్లిన్‌రూంలో యీ విందు జరుపబడింది.


## ప్రకటన

IX తరగతిలో ప్రవేశం పొందదలచే విద్యార్థులు (ఉర్దు, తెలుగు మీడియం) ఇంటర్‌వ్యూకు నిర్ణయింపబడ్డిన తేదీన తమ తలిదండ్రులు లేక గార్డియన్ తోటి వచ్చి హెడ్ మాస్టర్‌ను చూడవచ్చును. ప్రవేశమునకై దరఖాస్తులు పంపుటకు ఆఖరి తేదీ: 6-6-1963 ఇంటర్‌వ్యూ జరుగు తేదీ: 8-6-1963.

హెడ్ మాస్టర్

గవర్నమెంట్, మల్టీపర్పస్, హైస్కూల్, నాంపల్లి




అంగారకుడితో నడిచే వాహనాలతో సవన్నా, జార్జియాలోని సవన్నానగర దాటుతున్న దృశ్యమిది. 1819 లో సవన్నా అనుకొక ఈనగరానికి వచ్చిన చిహ్నాంగా చిత్రలోని దీపస్తంభాన్ని నిర్మించారు. ఈ అంతర్రాష్ట్రరహదారి సవన్నాకు ఒకసారి ఇంధనంచేస్తే మూడేళ్లవరకూ నడుస్తుంది.

ముగ్గురు అంతరిక్షయాత్రికులు తమ అంతరిక్ష నౌకలనుండి బైటికి వచ్చి తిరగడానికి వీలయిన దుస్తులుకూడా తయారుచేయబడ్డాయి. 72 కిలోల బరువుండే యీ దుస్తుల్ని నెల్సమెనోవరింగ్ యూనిటీ అంటారు. భార రహిత స్థితిలో పనికి వచ్చే దుస్తులివి.


## 7-6-63 శుక్రవారం మ॥ 12-30కు విడుదల

మద్రాసులో తీయబడిన మహత్తర కుటుంబ గాథా చిత్రం.

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

"భరోసా"